నవతెలంగాణ



మహబూబ్‌నగర్

1

ఆదివారం 20 ఆగస్టు 2023



తల్లిదండ్రులు విద్యార్థులను బడికి పంపాలి : ఎంపీపీ

నవతెలంగాణ హన్వాడ

తల్లిదండ్రులు విద్యార్థులను ప్రతి రోజు బడికి పంపి వారిని చదువుకునే విధంగా ప్రేరేపించాలని ఎంపీపీ బాలరాజ్ సూచించారు శనివారం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎంసి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బాలరాజ్ మండల విద్యాధికారి రాజు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతిరోజు తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవం ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. వారు చెప్పే విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



నల్లమలలో పర్యాటకం ప్రశ్నార్థకం..!

- పకృతి అందాలపై పట్టింపు కరువు.
- ప్రతాపరుద్రుని కోటకు పర్యాటకం కనుమరుగు
- అసంపూర్తిగానే పనులు
- పట్టించుకొని పాలకులు

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశంలోనే రెండవ అతిపెద్ద టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా.. నల్లమల్ల ప్రాంతంలో ఎన్నో పకృతి అందాలు ఎత్తైన జలపాతాలు సహజసిద్ధంగా ఏర్పడిన చరిత్ర గల పూర్వపు దేవాలయాలు ఉన్నప్పటికీ పర్యాటక శోభకు లోచించడం లేదు నోచుకోవడం లేదు. పర్యాటక పైన పాలకులు అధికారులు పట్టించుకోవడం లేదు. 1300.ఏళ్ల చరిత్ర గల ప్రతాపరుద్రుని కోటకు పర్యాయకటక శుభ కల్పిస్తామని గతంలో పనిచేసిన కలెక్టర్ శర్మన్, డీఎఫ్ఓ కిష్టా గౌడ్ సమక్షంలో కొంతమేరకు కోటపైకి మట్టి పనులు చేసి చేతులు దులుపుకున్నారు.

నవతెలంగాణ -అచ్చంపేట


ఏళ్లు గడుస్తున్నప్పటికీ పర్యాటక శోభ కనిపించడం లేదు. కోట లోపల చరిత్ర గల ఆలయాలు గుప్తనిధుల కోసం తవ్వకాలు చేసి శిథిలావస్థకు చేరుకున్నాయి. నల్లమల్ల ప్రాంతంలో స్వదేశ్ దర్శన్ మిషన్ పథకం కింద పర్యటక అభివృద్ధికి ప్రభుత్వం 2016 సంవత్సరంలో 91 కోట్లు మంజూరు మంజూరు చేశారు. ఈ పనులు ఇప్పటివరకు అసంపూర్తిగానే ఉన్నాయి.. పర్హా హాబాద్ ఏరియాలో పర్యటన అభివృద్ధి కోసం 12 కోట్ల 47 లక్షలు, మల్లెల తీర్థం పర్యాటకం సౌకర్యార్థం 14 కోట్ల 29 లక్షలు, ఉమామహేశ్వరం పర్యాటక అభివృద్ధి కోసం 18 కోట్ల 12 లక్షలు, అక్కమాదేవి గృహాలు పర్యటక అభివృద్ధి కోసం 6.కోట్ల 27 లక్షలు, సోమశిల పర్యటక అభివృద్ధికి 28 కోట్ల 66 లక్షలు, సింగోటం పర్యటక అభివృద్ధి కోసం 10 కోట్ల 72 లక్షలు నిధులు మంజూరు చేశారు. కొన్నిచోట్ల పనులు





పూర్తయినప్పటికీ వినియోగించకపోవడంతో నిరుపయోగంగా మారాయి.. ఉమామహేశ్వరం కొండ కింద 30 లక్షల రూపాయలతో పర్యాటక అతిథి గృహం నిర్మించారు. వినియోగించకపోవడంతో నిరుపయోగంగా ఉంది. కొన్నిచోట్ల పనులు అసంపూర్తిగా ఉన్నాయి.నల్లమల లోని అటవీ ప్రాంతంలో ఎత్తైన కొండల నుంచి జలపాతాలు కిందికి దూకుతూ ఉంటాయి ఆహ్లాద కరమైన వాతావరణం పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటుంది.. మల్లెల తీర్థం, సలేశ్వరం, లొద్ది మల్లయ్య, కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని అక్కమాహా దేవి గుహాలు., మద్దిమడుగు సమీపంలోని కృష్ణా నది పరివాహక ప్రాంతం ఇలా ఎన్నో పర్యటన కేంద్రాలుగా గుర్తించి అభివృద్ధి చేయవలసిన అధికారులు పర్యాటకం పైన పట్టించుకోవడం లేదు.

అక్కమ్మ దేవి గృహాలు శ్రీశైలం నుంచి 18 కిలోమీటర్ల దూరంలో ఈ గుహలు ఉన్నాయి. 12వ శతాబ్దంలో నల్లమల్ల అడవుల్లో సహజసిద్ధంగా అక్కమహాదేవి గృహాలు వెలిశాయి ఎంతో ప్రత్యేకత కలిగి ఉన్నాయి. శ్రీశైలం బ్రహ్మోత్సవాల సమయంలో మాత్రం మే పర్యటక శాఖ అధికారులు అక్కమహాదేవి గృహాలకు వెళ్లడానికి బోట్లు ఏర్పాట్లు చేస్తారు. నిరంతరంగా పర్యటించడానికి అవకాశం ఇస్తే అక్కమహాదేవి గృహాలు చరిత్రలో నిలిచిపోతాయి.



సన్‌డే స్పెషల్

పకృతి అందాలకు నిలయమైన నల్లమలలో పర్యటకుల ఆహ్లాదం కనుమరుగు అవుతుంది. జలపాతాలు సమృద్ధిగా నీటి వనరులు ఉన్నప్పటికీ, సూర్యుని కిరణాలు భూమి మీద పడకుండా కనువిందు చేసే.... దట్టమైన అడవులు జిల్లాలో విస్తరించి ఉన్నాయి .పులుల గాండ్రింపు లతోపాటు, వందల రకాల వన్యప్రాణుల చూస్తూ.. వేల రకాల పక్షుల రాగాలు పర్యాటకుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఎన్ని ప్రత్యేకతలు ఉన్నప్పటికీ పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు.

ఫారెస్ట్ అధికారులు టైగర్ సఫారీ పేరుతో పర్యాటకుల్ని కొంతమేరకు ఆకర్షిస్తున్నారు. పర్యటక స్థలాలను పెంచవలసిన అవసరం ఉంది. జిల్లాలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలోని పకృతి అందాలకు పేరుగాంచిన సోమశిల దర్శనీయ ప్రదేశాలలో కూడా పర్యాట కం అభివృద్ధికి నోచుకోవడం లేదు. సోమశిల టు శ్రీశైలం లాంచ్ ప్రయాణం జిల్లాలోని పర్యాటకులకు కలగానే మిగిలింది అధికారులు వంతుకు గంతేసే విధంగా ఒకటికి రెండుసార్లు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. సోమశిల లో నీళ్లు పుష్కలంగా ఉన్నప్పుడు లాంచ్ ప్రయాణం చేయడానికి ఆస్కారం ఉంటుంది ఈ సమయంలో లాంచ్ ప్రయాణి వినియోగించడంలో పర్యటన శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన శ్రీనివాస్ గౌడ్ పర్యటక శాఖ మంత్రి ఉన్నప్పటికీ నల్లమల ప్రాంతంలో పర్యాటకం పరుగులు పెట్టడం లేదు. నాగర్కర్నూలు జిల్లాలో పర్యటక శాఖ ఈకో టూరిజం ద్వారా చేసిన అభివృద్ధి పనుల వివరాలను ఇవ్వాలని పర్యటక శాఖ అధికారులను పలుసార్లు నవతెలంగాణ అడిగినప్పటికీ సమాచారం ఇవ్వడంలో దాటవేసే ధోరణి వ్యవహరిస్తున్నారు పర్యాటక అభివృద్ధి నిధుల్లో ఖర్చు చేయడంలో అలసత్వం ఉందని, పర్యాటకం అభివృద్ధి నీడలో అవినీతి బహిర్గతం అవుతుందని అధికారులు సమాచార ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తునాన్నరని ఆరోపణలు ఉన్నాయి. పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటక అభివృద్ధి పనులు నిధుల ఖర్చు వివరాలపైన పర్యాటకం నిర్వహణ పైన ప్రత్యేకమైన శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది.



' విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి '

నవతెలంగాణ- హన్వాడ

పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎంపీపీ బాలరాజ్ సూచించారు. శనివారం మండల పరిధిలోని టంకర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి రాజు నాయక్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రతిరోజు విద్యార్థులను పాఠశాలకు పంపాలని సూచించారు. పాఠశాలలో బోధించే విద్యాబుద్ధులను నేర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

రౌడీల కన్న ఎక్కువ అరాచకాలు పోలీసులవి

- మాజీ మంత్రి జూపల్లి
- మంత్రి అరాచకాలు ఆపకపోతే తరిమికొడతాం
- ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్
- కేసీఆర్ రాచరిక పాలన తరిమికొడదాం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో పోలీసులు రౌడీ లకు మించి అరాచకాలు చేస్తున్నారని మంత్రులు మొదలుకొని ఎమ్మెల్యేల వరకు అరాచకాలు భూకబ్జాలు పాలు పడుతున్నారని తెలంగాణలో కేసీఆర్ రాచరిక పాలను తరిమికొట్టేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ 9 ఏళ్ల పాలనపై తిరగబడడ తరిమికొడదాం నిరసన సభను పార్టీ కార్యాలయం ఆవరణంలో నిర్వహించారు. బీహార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. జి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ నిరసన సభలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ మాట్లాడుతూ స్థానిక మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఉద్యమ ముసుగులో భూములను కబ్జాలు చేస్తూ అవినీతి పాలన చేస్తూ ప్రశ్నించిన వారిపై పోలీసులను ఉసగల్పి అరాచకపాలన చేస్తున్నారని వారు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇండ్లపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. 70 ఏళ్ల భారత దేశ పాలనలో ఏ రాజకీయ పార్టీ నాయకుడు సంపాదించని సంపద కేవలం ఈ తొమ్మిది ఏళ్లలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రులు సంపాదించారని వారిని వారు ఆరోపించారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న 14 అసెంబ్లీ స్థానాలలో ఇకనుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను పోలీసులు గానీ పార్టీ నాయకులు గాని వేధిస్తే తిరగబడతామని హెచ్చరించారు. ప్రతి కార్యకర్త 90 రోజులు పనిచేస్తే బీఆర్ఎస్ అరాచక పాలను తరిమి కొట్టి ప్రజలు కోరుకునే స్వేచ్ఛ పాలన కాంగ్రెస్ అందిస్తుందని వారు అన్నారు. మాజీ మంత్రి పార్టీ ఏఐసీసీ కార్యదర్శి చిన్నారెడ్డి మాట్లాడుతూ స్థానిక మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల అపిడిబిట్టిలో అనేక తప్పులు ఇచ్చి భారత రాజ్యాంగాన్ని అవమానపరిచారని వారు అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా మా పార్టీ కార్యకర్త వివరాలు తీసుకొని కోర్టులో కేసు వేస్తే కేసు బుక్కు చేయమని కోర్టు చెప్పిన స్థానిక పోలీసులు ఎందుకు చేయలేదని వారు ప్రశ్నించారు. ఇదే విషయాన్ని మా పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కొందరు పోలీసులు అధికార పార్టీ కోసమే పని చేస్తున్నారని వారి వివరాలు మా దగ్గర ఉన్నాయని అన్నందుకు అతనిపై కూడా కేసులు పెట్టడం అరాచక పాలనకు నిదర్శనం అని వారు ఆరోపించారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఒక్క కలక్టర్ ఒక్క ఎస్పీ ఉన్నప్పుడు ఎక్కడ కూడా ఇతర పార్టీ కార్యకర్తలపై ఒక్క కేసు కూడా ఎందుకు కాలేదని ఇప్పుడు ఉన్న ఐదు జిల్లాల్లో ప్రతిరోజు పోలీసులు ప్రతిపక్ష పార్టీల నాయకులను కార్యకర్తను వేధించడం కోసమే పని చేస్తున్నారని వారు ఆరోపించారు. పోలీస్ శాఖలో కొందరు ఐపీఎస్ అధికారుల నుండి కానిస్టేబుల్ ల వరకు అధికార పార్టీ కోసమే పనిచేస్తున్నారని వారు చెప్పినట్లుగా ఇతర పార్టీ నాయకులను పౌరులను వేధిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ పాలన మొత్తం కేసిఆర్ రాచరిక పాలనకు నిదర్శనం అన్నారు. ఈ నిరసన సభలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ శ్రీహరి ప్రదీప్ గౌడ్ కుబేదుల్లా కొత్వాల్ గద్వాల జడ్పిటిసి సరిత నాలుగు జిల్లాల అధ్యక్షులు ప్రసంగిస్తూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన ఈ 30 రోజులు తిరగబడటం తరిమికొడదాం కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని తెలిపారు. రాబోయే కాంగ్రెస్ పాలన కోసం కాంగ్రెస్ కార్యకర్తలంతా కష్టపడి పనిచేసే సమయం ఆసన్నమైందని వారు తెలిపారు. ఐక్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పై తిరగబడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ వసంత సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.



కుంటుపడుతున్న' కులవృత్తులు '

- ప్రభుత్వం అందించింది.. ఊరికి ఒకరికి..
- దరఖాస్తు చేసుకున్నది 30 మంది



నవతెలంగాణ- బాలానగర్

రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను ఆదుకోవడానికి బీసీ బందు పథకం కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించింది అయితే ఒక ఊరిలో కులవృత్తుల వారు 30కి పైగా దరఖాస్తులు చేసుకున్నారు. చేసుకుంటే పార్టీ కార్యకర్తలకు నచ్చిన వారికి ఒకరు ఇద్దరికీ మాత్రమే లిస్ట్ రాసి పంపారని గ్రామ మండల నాయకులు ఆరోపిస్తున్నారు. కులవృత్తులకు ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపడంతో మొదటి విడతగా ఒక్కొక్క గ్రామానికి ఒకరు ఇద్దరు చొప్పున ప్రభుత్వం లక్ష రూపాయలు అందించిందన్నారు. ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం చాకలి. మంగలి .వడ్డెర .వడ్రంగి .కుమ్మరి. కమ్మరి తుల వారు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా మొక్కుబడిగా ఒక్కొక్క గ్రామంలో 30 మందికి పైగా దరఖాస్తు చేసుకోగా కేవలం ఒకరిద్దరికి మాత్రమే ఆర్థిక సహాయం రావటం ఏమిటని తెలిపారు. దీంతో కులవృత్తుల వారు నిరుత్సాహపడుతున్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం ఎంతో ఆశపడిన కులవృత్తులు నేడు నిరాశ చెందారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో బీసీ బందు .దళిత బంధు .గిరిజన బంధు. వికలాంగుల బంధు .పేరుమీద ప్రజలను మభ్యపెడుతున్నారని కులవృత్తుల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెండో ఏఎన్ఎంలను పర్మినెంట్ చేసే వరకు పోరు ఆగదు: ఏఐటీయూసీ



మహబూబ్ నగర్ : రెండో ఏఎన్ఎం పెర్మినెంట్ చేసే వరకు పోరు ఆగదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య అన్నారు. శనివారం ధర్నా చౌక్‌లో క్రమబద్ధీకరణ చేయాలని చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది. 4వ రోజు జరుగుతున్న రెండో ఏఎన్ఎంల నిరవధిక సమ్మె శిబిరానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ:-రాష్ట్ర ప్రభుత్వం రెండో ఏఎన్ఎం ల సేవలను ఉపయోగించుకొని దేశంలోనే మూడో స్థానంలో తెలంగాణ ఆరోగ్య రంగాన్ని నిలబెట్టారని కానీ ప్రభుత్వ సంకల్పానికి తగ్గట్టుగా అనేక అవమానాలు, వేయప్రయాసాల కోర్చి శ్రమించిన రెండో ఏఎన్ఎంలను ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తుందని మండిపడ్డారు. దాదాపు 16 సంవత్సరాలుగా రెండో ఏఎన్ఎంలు పెట్టి చాకిరికి గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మాకు రాంమోహన్,తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎం.మధుసూదన్ రెడ్డి, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పి.సురేష్ రెండో ఏఎన్ఎంలు జయమ్మ, మంజుల,అన్నపూర్ణ, గిరిజ అంజమ్మ పద్మజా, ఎల్లమ్మ శ్రీదేవి, లలిత, అనురాధ, జానకి, రాణి, సునీత, రేణుక, భాగ్యమ్మ,శోభ, అలివేల అణురేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం, ఉపాధికి పెద్దపీట

- ప్రజల ప్రేమాభిమానాల కోసమే రాజకీయాల్లోకి
- సంక్షేమ కార్యక్రమాలు సామాన్యులకు ఉపయోగం
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి
- నిబద్ధత కలిగిన రాజకీయాల వల్ల నే ప్రజలు ఆదరిస్తారు
- మరోసారి గెలవడం ద్వారా హ్యాట్రిక్ సాధిస్తాను
- బీఆర్ఎస్ కు మించిన పార్టీ లేదు
- కేసీఆర్ కు మించిన సీఎం లేరు

దేశంలో బీఆర్ఎస్ కు మించిన జాతీయ పార్టీ లేదు. కేసీఆర్ కు మించిన ముఖ్యమంత్రి మరొకరు కనబడరు. నిబద్ధత కలిగిన ప్రజాసేవ చేయడం వల్లనే తెలంగాణలో హ్యాట్రిక్ సాధించబోతున్నాం. ప్రజల ఆధారావిమానాల వల్లనే తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. విద్య వైద్యం ఉపాధి అమలు వంటి పథకాల విషయంలో ఇతర రాష్ట్రాలు తెలంగాణను అనుసరిస్తున్నాయి. ప్రజలు ఆశీర్వదించి మరోసారి గెలిపిస్తే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా లో ప్రాజెక్టుల ద్వారా సాగునీటిని అందించి అన్నపూర్ణ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి





నవ : కుటుంబ నేపథ్యం విద్యభ్యాస వివరాలు తెలపండి ?

ఆల : మాది వ్యవసాయ కుటుంబం. మా నాన్న ఆల రఘుపతి రెడ్డి, అమ్మ వరలక్ష్మి, మాది వ్యవసాయ కుటుంబం. అయినా రాజకీయ ప్రజాసేవకు విడదీయ రాని బంధం మా కుటుంబానికి ఉంది. నాన్న 40 ఏళ్ల పాటు రాజకీయ సేవలు అందించారు. నేను పది వరకు ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో చదివాను. మహబూబ్‌నగర్లో ఇంటర్ , మహారాష్ట్రలో ఇంజనీరింగ్‌పూర్తి చేశాను. నాకు ఇద్దరు కూతుళ్ళు పెద్దామే ఎంబీఏ లండన్‌లో, రెండో అమ్మాయి బీబీ ఏ చదువుతుంది. మాది వ్యవసాయ కుటుంబం అయినప్పటికీ రాజకీయాలతో విడదీయని సంబంధం ఉంది. మా నాన్న 40 సంవత్సరాల పాటు టిడిపిలో ఉంటూ ఈ ప్రాంత ప్రజల అభిమానాలను చురగోన్నాడు.

నవ : ఇంజనీరింగ్ వంటి ఉన్నత చదువులు చదివి రాజకీయాల వైపు ఎలా వచ్చారు ?

ఆల : నేను సివిల్ కాంట్రాక్టర్ గా అనేక ప్రాంతాలలో పనులు చేయిస్తూ ఉండేవాడిని. విదేశాలలో సైతం పనులు నడిచేవి. ముఖ్యంగా సుదీర్ఘకాలం రాజకీయ పరంగా సేవలందించిన మా నాన్న చనిపోయాడు. ఆ సమయంలో మా కుటుంబం మీద ప్రజలు చూపిన ప్రేమ అనురాగాలను చూసి చలించిపోయాను. ఎన్ని కోట్లు సంపాదించినా ప్రజల అభిమానాలను గెలవలేము. పది రోజులపాటు ప్రజలే అన్ని కార్యక్రమాలు దగ్గర ఉండి చేశారు. అప్పుడే అనుకున్నా మా నాన్న వారసత్వం పునికి పుచ్చుకొని ఇక్కడే ఉండి ప్రజాసేవ చేయదలుచుకున్నాను. రాజకీయాల ద్వారా విస్తృతంగా ప్రజలకు సేవ చేసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకోవాలని అనుకున్నాను.

నవ : మొదట రాజకీయ రంగ ప్రవేశం ఎలా జరిగింది ?

ఆల : 2006లో నాకు ఈ ప్రాంత ప్రజలు ఎవ్వరు తెలియదు. ఎవరిని గుర్తుపట్టలేను. ఇదే సమయంలో స్థానిక ఎన్నికలు వచ్చాయి. మా నాన్న రఘుపతి రెడ్డి గారి మీద ఉన్న అభిమానంతో మండల ప్రజలు ఆదరిస్తారనే నమ్మకంతో జడ్పీటీసీగా పోటీ చేశాను. అనూహ్యంగా 4440 ఓట్ల మెజార్టీతో గెలిచాను . అప్పుడే అనుకున్నాను నాన్నపై ఉన్న ప్రేమను 10 శాతం అయినా పొందాలని నిర్ణయించుకున్నాను. 2009లో జరిగిన ఎలక్షన్ల సమయంలో కెసిఆర్ కవిత తో రాజకీయపరంగా తత్ సంబంధాలు ఏర్పడ్డాయి. టీడీపీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన సీతమ్మ గెలుపు కోసం కృషి చేశాను.

నవ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వైపు ఎలా వచ్చారు ?

ఆల : ఒకానొక సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తుండగా చివరి దశలో జై తెలంగాణ అన్నాను. అప్పుడు సీఎం చంద్రబాబు తేడాగా చూశారు. తెలంగాణ ఆత్మగౌరవం చంపుకొని పనిచేయరాదని అప్పటినుండే ప్రత్యేక రాష్ట్ర సాధన ఆవశ్యకమని పోరాటబాట పట్టాను.

నవ : ఉద్యమ పార్టీలోకి ఎలా వచ్చారు ?

ఆల : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం జరుగుతున్న సమయంలో ఆత్మ గౌరవమే లక్ష్యంగా 2010లో టిఆర్ఎస్ లో చేరాను. అదే సమయంలో నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు. అప్పగించిన బాధ్యతను నెరవేర్చాను తప్ప ఏనాడు పదవులు కావాలని అడగలేదు. 2014లో జరిగిన మొదటి సారి ఎన్నికల్లో 17 వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచాను. రెండవసారి జరిగిన ఎన్నికల్లో 36 వేల మెజార్టీతో విజయం సాధించాను.

నవ : ఎన్నికల్లో మీరు ఇచ్చిన హామీలు నిర్వహించారు.. ?

ఆల : ఎన్నికలలో చెప్పని హామీలను సైతం అమలు చేశాను. ముఖ్యంగా 21 చెక్ డ్యాం లను నిర్మించాం. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి చేత ఒప్పించి ఆర్‌ఓబి కి నిధులు తెచ్చాం. సీసీ కుంట నుంచి కురుమూర్తి గ్రామం వరకు 41 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేశాం. అప్పరాల బ్రిడ్జి జంగమయ్యపల్లి బ్రిడ్జి, వర్ని బ్రిడ్జి అనేక గ్రామాలకు రోడ్లు 51 గ్రామాలకు, బీటీ రోడ్లను 187 వాటర్ ట్యాంకులు గతంలో ఉండేవి ఇప్పుడు 230 నిర్మాణాలను పూర్తి చేసాం. 430 చెరువుల పునరుద్ధరణ చేసాం. కోయిల్ సాగర్ గ్రావిటీ కెనాల్ కు 25 కోట్లతో పనులు చేయడం వల్ల 11 గ్రామాలకు సాగు తాగు నీరు అందుతుంది. కుడి ఎడమల కాలువలకు 80 కోట్లు ఖర్చుపెట్టి పనులు నిర్వహించాం. ఉమ్మడి జిల్లాకే తలమానికంగా మారిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కరువేనా ప్రాజెక్టును భూత్పూర్ దగ్గర ఏర్పాటు చేశాం. ఊక చెట్టు పెద్ద వాగు జీవనది మాదిరిగా ఉండాలని ప్రయత్నించాం. 20 వేల ఎకరాలకు సాగునీరందేలా కృషి చేస్తున్నాం. రెండు పంటలకు సాగునీరు అందుతుంది. 70 సంవత్సరాల కాంగ్రెస్ ఏలుబడిలో సాగునీరు అందించాలన్న సోయి లేకుండా పోయింది. మంగనూరు కాల్వ తీయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు సాగు తాగునీరు సమస్య తీరబోతుంది. వనపర్తి లో 10,000 ఎకరాలకు ఖానాపూర్ లో 10,000 ఎకరాలకు సాగు నీరు అందే అవకాశాలున్నాయి.

నవ : విద్య వైద్యం పరంగా మీరు ఎటువంటి అభివృద్ధి చేశారు.

ఆల : ఈ ప్రాంతం మీద ప్రేమ ఉన్న కేసీఆర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా ఆరు గురుకులాలు డిగ్రీ కళాశాల దేవరకద్రలో100 పడకల ఆసుపత్రి కొత్తకోటకు ముప్పై పడకల ఆసుపత్రి తెచ్చి ఇక్కడ విద్యా వైద్య సౌకర్యాలను అందిస్తున్నాం. రెండు మున్సిపాలిటీలకు 80 కోట్లు ఖర్చుపెట్టి అనేక రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం. ముఖ్యంగా మూడు కొత్త మండలాలు అనేక గ్రామాలను జీపీ లను కొత్త గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసుకున్నాం. 65 వేల మంది రైతులకు 902 కోట్లు రైతుబంధు ద్వారా లబ్ధి పొందుతున్నారు. 12,500 మందికి కళ్యాణ లక్ష్మి 8000 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ 44 వేల మందికి రెండువేల పింఛన్ ఇస్తున్నాం. రైతు బీమా తో పాటు 1400 మందికి డబల్ బెడ్రూమ్స్ నిర్మించాం. 3000 మందికి గృహలక్ష్మి 1100 మందికి దళిత బంధు 300 మందికి బీసీ బందు తదితర అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం.

నవ : ప్రజలకు మీరు ఇచ్చే సూచనలు ఏమిటి ?

ఆల : రాజకీయాలకతీతంగా సేవలందిస్తున్న నన్ను బిఆర్ఎస్ రాజకీయాలను ఒకసారి పరిశీలించండి. గతంలో జరిగిన అభివృద్ధిని ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని మీరే పరిశీలించండి. ఓట్ల కోసం ఇచ్చే హామీలు కాదు. ఓట్లతో సంబంధం లేకుండా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం. రాజకీయాలకతీతంగా అభివృద్ధిని చేస్తున్నాను. అదే కోణంలో సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తున్న బీఆర్ఎస్‌ను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలి. మతతత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడే రాజకీయ పార్టీలను చిత్తుగా ఓడించండి.

పిచ్చి కుక్కల దాడి ఇద్దరికీ గాయాలు

హన్వాడ : మండల పరిధిలోని పోలు పోనిపల్లి గ్రామంలో శనివారం పిచ్చి కుక్కల దాడిలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి గ్రామంలో ఉన్న లక్ష్మీబాయి పక్కింటి మహిళతో మాట్లాడుకుంటూ ఉండగా ఒక్క సారిగా పిచ్చి కుక్కలు ఆమెపై దాడి చేశాయి. దాడిలో గాయాలయ్యాయి వెంటనే కావలి వెంకటయ్య ఇంట్లో ఉండగా ఇంట్లోకి వెళ్లి తీవ్రంగా గాయపరిచాయి. ఈ సంఘటనతో గ్రామంలోని యువకులు అందరూ కలిసి పిచ్చి కుక్కలను వెంటాడి చంపారు. అనంతరం తీవ్ర గాయాలైన వారిద్దరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గ్రామంలో కుక్కల బెడద నుండి కాపాడి నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

మోకాళ్లపై కూర్చొని రెండవ ఏఎన్ఎంల నిరసన



నవతెలంగాణ వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో రెండవ ఏఎన్ఎంలు మోకాళ్ళపై కూర్చొని శనివారం నిరసన తెలిపారు. ఏఎన్ఎంల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, లక్ష్మమ్మ మాట్లాడుతూ.. కొత్త ఏఎన్ఎంల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారని, మా కడుపు కొడతామంటేనే రోడ్ల మీదికి రాక తప్పలేదన్నారు. తెలంగాణ బిడ్డలమని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తండ్రిగా తమను రెగ్యులర్ చేసి న్యాయం చేయాలన్నారు రాష్ట్రానికి వైద్యరంగంలో అవార్డులు మా కష్టమే అన్నారు. సిపిఐ పాన్గల్ మండలమాజీ కార్యదర్శి శివకుమార్, ఏఐవైఎఫ్ జిల్లా నేత రమణ, ఏఎన్ఎం నాయకులు సుమిత్ర, రాధ, లావణ్య, మహేశ్వరి, లలిత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



ఉచిత పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ -రేవల్లి

రేవల్లి మండలం నాగపూర్ గ్రామంలో శనివారం పశుసంవర్ధక శాఖ తరపున ఉచితంగా, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు మందులు అందజేశారు. పశు సంవర్ధక శాఖ సిబ్బంది టీములవారీగా గ్రామాలలో పర్యటించి, గ్రామంలో 56 తెల్ల పశువులు 132 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వెటర్నరీ అసిస్టెంట్ పురుషోత్తం, పశు వైద్య సిబ్బంది రంగస్వామి గౌడ్ శివకుమార్, వెంకటయ్య , రైతులు పాల్గొన్నారు.



కడుపులు కొడతామంటేనే రోడ్లమీదకి వచ్చాం

- ఏఎన్ఎం లు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు



నవతెలంగాణ- వనపర్తి

16 ఏళ్లుగా పనిచేస్తున్న తమను కాదని మల్టీపర్పస్ ఏఎన్ఎంల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి మా కడుపులు కొడతామంటే రోడ్లపైకి రాక తప్పలేదని రెండవ ఏఎన్ఎం లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, లక్ష్మమ్మ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం పాత పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయం ఆవరణ సమ్మె శిబిరంలో మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడారు. వయస్సు తోపాటు కుటుంబ బాధ్యతలు ఉన్నాయని చదివి పోటీ పరీక్షలు రాసే శక్తి లేదన్నారు. పలు డిపార్ట్మెంటులో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసిన ప్రభుత్వం తమను ఎందుకు పరీక్షలు రాయమంటుందని ప్రశ్నించారు. మా శ్రమ వల్లే రాష్ట్రానికి వైద్యరంగంలో ప్రభుత్వానికి పేరు వచ్చిందన్నారు. తెలంగాణ వస్తే రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చారన్నారు. తెలంగాణ ఉద్యమంలో మేము పాత్ర పోషించామన్నారు. తెలంగాణ బిడ్డలమైన తమను తండ్రిగా కేసీఆర్ రెగ్యులర్ చేసి న్యాయం చేయాలని కోరారు. రెగ్యులర్ చేసేదాకా పోరాటం ఆపేది లేదన్నారు. ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని,ఏఎన్ఎం లు కష్టాలను వివరిస్తూ పాటలు పాడి ఆకట్టుకున్నారు. సిపిఐ పాన్గల్ మండల మాజీ కార్యదర్శి శివకుమార్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు వెంకటరమణ శిబిరాన్ని సందర్శించి సమ్మెకు మద్దతు తెలిపారు. ఏఎన్ఎంల నాయకులు సుమిత్ర, లావణ్య శ్రీదేవి, పరమేశ్వరి, లలిత, రాధ తదితరులు పాల్గొన్నారు.

ఏఐపిసి కోఆర్డినేటర్ గా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి



ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ పార్టీ మెడికల్ విభాగం ఏఐపిసి కోఆర్డినేటర్ గా మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కుమారుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డిని నియమిస్తూ ఏఐపీసీ చైర్మన్ ఏఐపీసీ రాష్ట్ర ఇన్చార్జి గీతారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నుంచి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ విభాగం నుంచి అభిమానుల నుంచి హార్దిక హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో రాజకీయ రంగంలో ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఫోటోగ్రాఫర్ బిల్డింగ్‌కు సహాయం అందిస్తాం

- మున్సిపల్ చైర్ పర్సన్ సుఖేశిని విశ్వేశ్వర్



నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట ప్రపంచ ఫోటో దినోత్సవం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ సుఖేషిని విశ్వేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫోటో యూనియన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు . అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ చేతుల మీదుగా ఫోటో గ్రాఫర్లకు ఐడి కార్డు పంపిణీ చేశారు. ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్ మున్సిపల్ చైర్ పర్సన్ సుకేసిన విశ్వేశ్వర్ ను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ దేవరకద్ర ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి నిధుల నుండి 4 లక్షల రూపాయలు ఫోటోగ్రాఫర్ బిల్లింగ్ మంజూరు అయ్యాయని మరికొన్ని నిధుల నుండి బిల్డింగు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఫోటోగ్రాఫర్ సంఘం ఉపాధ్యక్షుడు గోపాల్, కోశాధికారి వంశీ, శ్రీను, ప్రధాన కార్యదర్శి బాలరాజు, సంఘం సభ్యులు సత్యనారాయణ, సలాం , ముజీబ్, అల్లావుద్దీన్, రాజు, స్వామి, ఆంజనేయులు, ఉస్మాన్, గోవర్ధన్, రమేష్, భూపాల్, రామకృష్ణ, రవి, శ్రీనివాస్ రెడ్డి, రాకేష్, రామకృష్ణ, అశోక్, వెంకటేష్, మహేందర్, కరీం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 18 గొర్రెపిల్లలు మృతి



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామ సమీపంలో చిన్నంబావి మండలం మియాపూర్ గ్రామానికి చెందిన వీరయ్య అనే గొర్ల కాపరి తన గొర్రెలను వ్యవసాయ పొలంలో శుక్రవారం రాత్రి కంచవేసుకొని గొర్రెలను ,గొర్రె పిల్లలను వాటిలో ఉంచి అక్కడే బస చేశాడు. శనివారం ఉదయం గొర్రెలను మేపడానికి వెళ్లి సాయంత్రం వచ్చి చూడగా కంచె లో ఉన్న 18 మేక పిల్లలను కుక్కల దాడి చేసి చంపివేశాయని బాధితుడు వీరయ్య తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఆయన కోరారు.

బాధితులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులందజేత

నవతెలంగాణ-కొల్లాపూర్



కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు నందు అనారోగ ్యంతో బాధపడుతూ ,చికిత్స తీసుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహయనిది ద్వారా సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేశారు. మంజూరై చెక్కులను ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి అందజేశారు. కొల్లాపూర్ నియోజక ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చే సీఎంఆర్ఎఫ్ లు మరియు ఎల్. ఓ.సి లను ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి ఇస్తున్నారని 1వ వార్డు బి.ఆర్.ఎస్ ఇంఛార్జి పసుల సుజాత అన్నారు. గతంలో ఒకటవ వార్డులో 15 కుటుంబాలకు ఎల్ఓసి చెక్కులను ఎమ్మెల్యే ద్వారా మంజూరు చేయించి,వారి ఆరోగ్యానికి భరోసా కల్పించినట్లు పసుల సుజాత తెలిపారు.

వన సంపద పెంచితేనే ప్రశాంత వాతావరణం

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి : వన సంపద పెంచితేనే భూమి మీద ప్రశాంత వాతావరణం నెలకొంటుందని, అందుకోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో మార్చాలని జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవార్ అధికారులకు సూచించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆగస్టు, 26వ తేదీన జరిగే రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని వనపర్తి జిల్లాలో ఒక పండగలా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. శనివారం సాయంత్రం ఐ.డి. ఓ.సి. ప్రజావాణి హాల్లో మండల అభివృద్ధి అధికారులు, ఎంపిఒ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో 26వ తేదీన సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం, సంపద వనాలు, ఆసరా పింఛను లో మరణించిన భాగస్వామికి ఆసరా పింఛను కల్పించడం, ఉపాధి హామీ ద్వారా పండ్ల తోటల సాగు, సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణాలు, దళిత బంధు, కుల వృత్తులు వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం, పారిశుధ్యం పై సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 26వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో ఓకే రోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా వనపర్తి జిల్లాకు ఒకేరోజు 2.4 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ





కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందుగానే ఇరిగేషన్ శాఖకు సంబంధించిన ప్రాజెక్టులు, కెనాల్ వద్ద నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని గుర్తించి గుంతలు తవ్వించి సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఒక పండగ వాతావరణాన్ని కల్పించి ఓకే రోజు 2.4 లక్షల మొక్కలు నాటాలని తెలియజేశారు. సంపద వనాలు సైతం గుర్తించిన సైట్ లలో మొక్కలు నాటి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వైకుంఠ ధామాలు, సెగ్రిగేశన్ షెడ్ లకు మొక్కలతో బాయో ఫెన్సింగ్ చేయించాలని తెలిపారు. ఎవరైనా ఆసరా పింఛను దారుడు చనిపోతే వారి భాగస్వామిని గుర్తించి వారితో దరఖాస్తు చేయించి పింఛను దరఖాస్తులను వెంటనే పరిష్కరించి డిఆర్డి.ఒ లాగిన్ కు పంపించాలని తెలియజేశారు. బీసీ కులవృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు లబ్ధిదారులను గుర్తించి ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగిందని యూనిట్లు గ్రౌండింగ్ చేశాక క్షేత్రస్థాయిలో వారు మొదలు పెట్టిన వ్యాపారాన్ని పరిశీలించి నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. గృహలక్ష్మి పథకం కు సంబంధించిన దరఖాస్తులు ను ఆన్లైన్ లో అప్లోడ్ చేసేందుకు లాగిన్ ఇవ్వడం జరిగిందని వాటిని గడువులోగ అప్లోడ్ పూర్తి చేయాలని ఆదేశించారు. పారిశుధ్యం, హరిత హారం ద్వారా ప్రతి గ్రామాన్ని అందంగా తీర్చిదిద్ది రూపు రేఖలు మార్చేయాలని సూచించారు. పంచాయతీ సెక్రటరీలు, టెక్నికల్ అసిస్టెంట్ లు క్షేత్రస్థాయిలో పర్యటించి హరిత హారం మొక్కలను పర్యవేక్షించే విధంగా చూడాలని ఆదేశించారు. పి.డి. డి.ఆర్డీవో నర్సింలు, డి.ఎఫ్. ఒ నవీన్ రెడ్డి, జిల్లా ఉద్యాన వన అధికారి సురేష్, వ్యవసాయ అధికారి సుధాకర్, ఈ. ఈ పంచాయతీ రాజ్ అధికారి, ఎంపీడీఓ లు, ఎంపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ నమ్మకం కేసీఆర్ : మంత్రి

నవ తెలంగాణ -వనపర్తి

తెలంగాణ నమ్మకం సీఎం కేసీఆర్ అయినవి రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఇందూ గార్డెన్లో ప్రభుత్వ ఉద్యోగులుగా నియ మితులైన వీఆర్ఎ కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. వీఆర్ఎలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్నారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి వివిధ శాఖలలో నియమించామన్నారు. వచ్చిన అవకాశాన్ని అందరూ సంతోషంగా సద్వినియోగం చేసుకో వాలన్నారు. నిర్లక్ష్యం, నిరాదరణకు గురయిన ప్రతి వర్గాన్ని గుర్తించి చేరదీస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మాభిమానంతో జీవించాలని 23 వేల మంది వీఆర్ఎలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని మంత్రి గుర్తు చేశారు. గ్రామ సేవకులు అనే అనాగరిక భాషను తొలగించి వీఆర్ఎలు అని పేరు మార్చామని, ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులను చేసామని చెప్పారు. దేశంలో ప్రభుత్వ ఉద్యోగులు అత్యధిక జీతాలు అందుకుంటున్నది తెలంగాణ రాష్ట్రంలోనేనని మంత్రి చెప్పారు.



ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులను, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుం టున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణది దేశంలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి మంత్రం అవినీతిమయం

- బీఆర్ఎస్ పాలనలో నిర్భాగ్యులుగా మిగిలిపోతున్న నిరుపేదలు.
- అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలు.
- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు శివసేనారెడ్డి, మేఘారెడ్డిలు

నవతెలంగాణ -పెద్దమందడి

బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలు నిర్భాగ్యులుగా మిగిలిపోతున్నారని, తెలంగాణ రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు అభివృద్ధి మంత్రంతో అవినీతి పాలన కొనసాగిస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు శివసేనారెడ్డి, మేఘారెడ్డిలు విమర్శించారు. శనివారం పెద్దమందడి మండల పరిధిలోని అల్వాల గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న వారికి గ్రామసులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాల మధ్యన బాణాసంచా కాల్చి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని గడపగడపను సందర్శించారు. గ్రామంలో ఇంకా నిరుపేదలు నిరుపేదలుగానే మిగిలిపోయారని అభివృద్ధి అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి అల్వాల గ్రామానికి వచ్చి అభివృద్ధిని పరిశీలించాలని వారు డిమాండ్ చేశారు. అల్వాల గ్రామంలో పక్కా ఇల్లు లేని నిర్భాగ్యులు ఎందరో ఉన్నారని చిన్న చిన్న గుడిసెలు వేసుకుని కుటుంబాలు దినదిన గండంగా బ్రతుకును వెళ్లదీస్తున్న పాలకవర్గానికి





ప్రజా ప్రతినిధులకు చీమ కుట్టినట్లు కూడా లేదని కేవలం అభివృద్ధిని చెప్పుకుంటూ పోతున్నారే తప్ప పల్లెల్లోని నిరుపేదల జీవితాలను గాలికి వదిలేశారని వారు విమర్శించారు. తమ కుటుంబాలను పట్టించుకునే వారు లేరని తమకు ఏదైనా సహాయం చేయాలంటూ వారు ఆర్తించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాలలో నాడు ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా నిర్మించిన నిర్మాణాలు ఉన్నాయని ఏ ఒక్కరికి కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని వారు పేర్కొన్నారు. కేవలం ప్రభుత్వ భవనాలు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలపై దృష్టి పెట్టి పల్లెలను పట్టించుకోకుండా వదిలేశారని వారు విమర్శించారు. ఈ రోజుల్లో కూడా నిరుపేదల బతుకులు దుర్భర పరిస్థితిలో ఉంటున్నాయని వారు అన్నారు. నాడు కాంగ్రెస్ హయాంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదలకు ఏ ఆరోగ్య సమస్య ఉన్న చికిత్స అందించే వారిని నేడు అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి నిరుపేదకు లక్షలలో ఖర్చులు తట్టుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అర్హత కలిగిన ప్రతి మహిళకు 4000 పింఛన్ ఇస్తామని, రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, రేషన్ షాప్ ల ద్వారా 18 రకాల వస్తువులు వినియోగదారులకు అందిస్తామని డిక్లరేషన్ రైతు డిక్లరేషన్ పథకాలను పక్కాగా అమలు చేస్తామని వారు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన 46 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి మేఘారెడ్డి, శివసేనరెడ్డిలు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని సర్పంచులు వెంకట్ స్వామి, రమేష్, ఎంపిటిసిలు దామోదర్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఐ.సత్యరెడ్డి, సత్యశిలారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు భయభ్రాంతులను వీడి బతకాలి

- స్వేచ్ఛ వాయువుల కోసమే రాజకీయాల్లోకి
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ లో ప్రజలు భయభ్రాంతులతో జీవిస్తున్నారు. ఎమ్మెల్యే అనుచరులకు తప్ప మరెవరికి ఈ నియోజకవర్గంలో స్వతంత్రత లేదు. అందుకే ప్రజలకు భరోసా కల్పించడానికి మా కుమారుడు రాజేష్ రెడ్డి రాజకీయాల్లోకి వస్తున్నాడని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి అన్నారు. ఆయన నవ తెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. మా కుమారుడు రాజకీయ ప్రవేశం చేయడం ఆయన సొంత నిర్ణయమే. కాంగ్రెస్ నుండి అతనికి



అవకాశం వస్తే నా రాజకీయ నిర్ణయం ప్రకటిస్తాను. సర్వేల ఆధారంగా టికెట్ ఎవరికీ ఇచ్చినా నేను 100శాతం సహకరిస్తాను. ఒకవేళ మా కుమారుడు రాజేష్కు టికెట్ వస్తే మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి సైతం సహకరించాలని కోరుతున్నా.టికెట్ ఇవ్వడం టిపిసి ఏఐసిసి చేతిలో ఉంది. అందుకు భిన్నంగా మనం నిర్ణయాలు చేయడం సరికాదు. మా కుమారుడు కాంగ్రెస్ కండువా కప్పుకున్న తర్వాత విస్తృతంగా పర్యటించి అనేక మందిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. ఇటీవల తెలకపల్లి లో శనివారం బిజినపల్లి మండల పరిధిలో వందలాది మంది పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. నేను బిఆర్ఎస్ కంటే ముందు కాంగ్రెస్లో పని చేసిన వాడిని. ఈ ప్రాంత ప్రజలకు నాయకుల విధానాలపై పూర్తిగా అవగాహన ఉంది. స్థానిక ఎమ్మెల్యేగా మర్రి జనార్దన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజలు మా అనుచరులు భయం భయంగా బతకాల్సి వస్తోంది. పోలీసులు అధికారులు సైతం ఎమ్మెల్యేకు వంత పాడుతున్నారు. అందుకే ఎవరి ఒత్తిడి బలవంతం లేకుండా దౌర్జన్యాలకు గురికాకుండా స్వేచ్ఛ వాయువులతో జీవించాలని నా కోరిక. భయం బానిసత్వం విడాలి ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలి. అటువంటి రాజకీయాలు వచ్చిన నాడే నిజమైన ప్రజాస్వామ్యంగా భావించాలి. అందుకే ప్రజలు ఈసారి తమ తీర్పును విలక్షణంగా వెల్లడిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

బీటీ వేశారు..వంతెన మార్చారు

నవ తెలంగాణ - బాలానగర్

మండలం జాతీయ రహదారి నుండి వీరన్న పల్లి తండా వరకు 11 కోట్ల యాభై లక్షల రూపాయల విలువచేసే బీటీ రోడ్డు తాత్కాలికంగా కాంట్రాక్టర్ వేశారు. ముద్దాయి చెరువు వద్ద వంతెన వేయటం మార్చారు. వర్షాకాలం ఉన్నందున రోడ్డు గుంతలు కావడంతో అలుగుపైన స్థానికులు మట్టి పోసి శుభ్రం చేసుకున్నారు. ప్రస్తుతం జీడిగుట్ట తండా వద్ద బీటి రోడ్డు పగిలిపోవడంతో ప్రయాణికులు ఇదేమి పని అని ఆందోళన చెందుతున్నారు. భారీ వాహనాలు రావడం వలన రోడ్డు పగిలిపోయినట్లు తెలిసింది ఇప్పటికైనా కాంట్రాక్టర్ వంతెన పనులను ప్రారంభించాలని స్థానికులు కోరారు .అదేవిధంగా గిరిజన గురుకుల పాఠశాల వద్ద వంతెన ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఉడిత్యాల రోడ్డు ఇంతల గుంతలుగా ఉండే ప్రస్తుతం గుంతలమయం తగ్గిందని పలు సమావేశంలో



ప్రశ్నిస్తున్నారు. బాలానగర్ నుండి పెద్దరే వెళ్లే వరకు సింగల్ బీటీ రోడ్డు పగిలిపోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల 30 లక్షల రూపాయలు మెయింటెనెన్స్ కోసం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నిధుల నుండి విడుదల చేయగా కాంట్రాక్టర్ అరకురా పనులు చేసినట్లు తెలిసింది.

వయోవృద్ధులకు చేయూతనివ్వాలి

- లోకదాలత్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బాల నాగయ్య



నవతెలంగాణ- వనపర్తి

వయోవృద్ధులకు చేయూతనివ్వాలని వనపర్తి లోకదాలత్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్ బాల నాగయ్య అన్నారు, శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని వల్లభ నగర్ లో ఉన్న వృద్ధాశ్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆశ్రమంలో వయోవృద్ధులకు పండ్లు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. అవసాన దశలో ఉన్న వృద్ధులకు అన్ని విధాల సహాయం అందించి ఆదుకోవాలన్నారు సంఘాలు సంస్థలు యువత ఉద్యోగులు వీరి పట్ల సానుకూలంగా స్పందించి వారికి అవసరమయ్యే వసతుల కల్పనలో మమేకమవ్వాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో లోకదాలత్ డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి ఉత్తరయ్య, సఖి కేంద్రం లీగల్ కౌన్సిలర్ దేగల కృష్ణయ్య లోకదాలత్ సిబ్బంది నాగరత్నమ్మ, శ్రీ వర్ధన్, స్వప్న, శేఖర్ మరియు జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఉమెన్ హబ్ ప్రతినిధులు శ్రీవాణి, సలోని సుమ, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు వెంకటేశ్వరి పాల్గొన్నారు.

వినోద్ కు రాష్ట్రస్థాయి అవార్డు



నవతెలంగాణ -వనపర్తి



వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన ఫోటో గ్రాఫర్ ప్రస్తుత డిపిఆర్ఓ, వ్యవసాయ శాఖ మంత్రి ఫోటో గ్రాఫర్ గుంటి వినోద్ సాగర్ కు రాష్ట్రస్థాయి ఉత్తమ ఫోటో గ్రాఫర్ అవార్డుకు ఎంపికైనట్లు తెలంగాణ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జి. భాస్కర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి లో జరిగిన పోటీల్లో కేటగిరీ–1లో పల్లె అందాలు లో కన్సోలేషన్ అవార్డు గుంటి వినోద్ సాగర్ కి లభించింది. ఈ అవార్డును ఈ నెల 20న రవీంద్రభారతిలో జరిగిన సభలో మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా అందుకోనున్నారు. ఈ సందర్భంగా గుంటి వినోద్ సాగర్ కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

దళిత జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షులుగా మిద్దె బంగారయ్య ఎన్నిక

నవతెలంగాణ-బిజినేపల్లి

దళిత జర్నలిస్టు ఫోరం మండల అధ్యక్షునిగా బంగారయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా వట్టెం మహేష్ ను ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షులు జాన్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన మండల అధ్యక్షుడు మాట్లాడుతూ దళిత జర్నలిస్టులందరికీ అండగా ఉండి సంఘాన్ని బలోపేతం చేయడానికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు. నా పై నమ్మకం పెట్టుకొని మండల అధ్యక్షుడు బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర కమిటీకి రాష్ట్ర సమితికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు పెబ్బేరు స్వామి, దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కరిగల్ల సుదర్శన్ ,రాష్ట్ర నాయకులు వెంకటేష్ అవుట, వెంకటేష్, పరుశురాం తదితరులు ఉన్నారు.

మొల్లచింతలపల్లి గ్రామ నూతన కమిటీ ఎన్నిక


నవతెలంగాణ- కొల్లాపూర్

కొల్లాపూర్ మండలం మొల్ల చింతలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ లికొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు ఆదేశాల మేరకు మొల్ల చింతలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గ్రామ వార్డు సభ్యుడు జరపాటి రాము ని మరియు వారితో పాటు గ్రామ కమిటీ సభ్యులను కొల్లాపూర్ మండల అధ్యక్షులు పరుశరామ్ నాయకుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. . ఈ కార్యక్రమలో కొల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాం నాయుడు, కొల్లాపూర్ మండల ఎస్సీల అధ్యక్షులు రాము ,కొల్లాపూర్ మండల ఉపా అధ్యక్షులు బాల్ నాగన్న ,కొల్లాపూర్ మండల ప్రధాన కార్యదర్శి కుడికిళ్ల రాజేష్ ,నార్లపూర్ సెల్ గ్రామ పార్టీ అధ్యక్షులు చారకొండ రాముడు ,మొల్లచింతలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపా అధ్యక్షులు జంగం శ్రీను , ప్రధాన కార్యదర్శి చెన్నయ్య , బాలస్వామి , శేషయ్య , ఈశ్వరయ్య ,శంకర్, నరసింహ ,శేఖర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

నవతెలంగాణ- కొల్లాపూర్

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహరంలో భాగంగా శనివారం కొల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోని 19 వ వార్డ్ లో మొక్కలను పంపిణీ కౌన్సిలర్ శ్రీదేవి గౌతం గౌడ్ చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తో పాటు మున్సిపల్ అధికారులు,సిబ్బంది, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సోమవారం జరిగే ప్రజావాణి రద్దు : కలెక్టర్

మహబూబ్‌నగర్ డెస్క్ : ఈనెల 21వ తేదీ సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో మద్యం దుకాణాలకు వేలం పాట ఉన్నందున సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయబడిందని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నూతన మద్యం దుకాణాల కొరకు లక్కీ డీప్ ఉన్నందున ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని గ్రామ, మండలాల నుండి వచ్చే ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రజలు ఎవరు కూడా ప్రజావాణికి రాకూడదని జిల్లా కలెక్టర్ తెలిపారు.

కాసాని జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకల్లో మోపతయ్య

అచ్చంపేట : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలు హైదరాబాదులో ఎన్టీఆర్ భవన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అచ్చంపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మోపతయ్య ఎన్టీఆర్ భవన్‌లో అధ్యక్షునికి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్, ఉప్పునుంతల మండల అధ్యక్షుడు కాశన్న, ఎట్టయ్య పాల్గొన్నారు.

గౌరారంలో అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభం

తెలకపల్లి : మండల పరిధిలోని గౌరారం గ్రామంలో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న రూ.5లక్షల నిధులతో ఒకటో వార్డులో అండర్ డ్రైనేజ్ పనులను శనివారం ప్రారంభించారు. ఈ పనులు గ్రామంలోని గోరటి వెంకటేష్ ఇంటి నుండి దండు బాలస్వామి ఇంటి వరకు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ జమ్ములు మాట్లాడుతూ ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న గౌరారం గ్రామ అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.1 కోటికి పైగా నిధులు మంజూరు చేయగా గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్స్, ఐమాక్స్ లైటింగ్స్ వంటి అభివృద్ధి పనులు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ గోరటి వెంకన్నకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చెన్న జమ్ములుతో పాటు ఉప సర్పంచ్ రామ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కువలేశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు రాజేందర్‌గౌడ్, ఆంజనేయులు, ఏ.కాసిం, లక్ష్మయ్య, పరశురాములు, చెన్నయ్య పాల్గొన్నారు.

విద్యార్థి, యువత సదస్సును జయప్రదం చేయండి

అచ్చంపేట : అన్ని రాజకీయ పార్టీ లు ఎమ్మెల్యే టికెట్లు స్థానికులకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెం బర్ మొదటి వారంలో అచ్చంపేటలో స్థానిక విద్యార్థి, యువత సదస్సును నిర్వహిస్తామని స్థాని క నాయకులు మీసాల విజయ్‌కుమార్, పోలే రవికుమార్, మహమ్మద్ ఖదీర్ శనివారం నవతెలంగాణతో తెలిపారు. ముఖ్య అతిథిగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర విద్యార్థి జేఏసీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి హాజరవుతున్నారని తెలిపారు. మా ప్రాంతాన్ని మేమే పాలించుకుంటాం మా ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుంటాం అనే నినాదంతో అచ్చంపేట నియోజకవర్గం లో స్థానిక దళితులకు అన్ని పార్టీలు ఎమ్మెల్యే అభ్యర్థులుగా సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలలో ఉన్న స్థానిక నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో స్థానిక నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేయాలని పిలుపునిచ్చారు.

ముఖ్య ప్రణాళిక అధికారిగా జె.వెంకటరమణ

మహబూబ్‌నగర్ డెస్క్ : నాగర్ కర్నూల్ సీపీఓ భూపాల్ రెడ్డి నెల రోజులపాటు వ్యక్తిగత సెలవుపై అమెరికా వెళుతున్నందున వనపర్తి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జె.వెంకటరమణకు నాగర్‌కర్నూల్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా అదనపు బాధ్యతలను ఆ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నాగర్‌కర్నూల్ పీసీఓగా పూర్తి అదనపు బాధ్యతలను ఆయన స్వీకరించారు. ఆయన వెంట సెలవుపై వెళ్తున్న సీపీఓ భూపాల్ రెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు విరాళం

అచ్చంపేట : ఉప్పునుంతల మండ ల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు 30వేల రూపాయలతో 2 కంప్యూటర్లను సాఫ్ట్వేర్ ఉద్యోగి ఇమ్మడి సైదులు, పీయు ప్రొఫెసర్ మోటమారి మధులు శనివా రం విరాళంగా ఇచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు దాతలను ఘనంగా శాలువాతో సన్మానిం చారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు వెంకటేష్, బాలమణి, పద్మావతి, భారతి, పిహెచ్డి స్కాలర్ మహాదేవ్, లక్ష్మణ్,శ్రీను, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బల్మూరు తహసీల్దారుగా సలీమొద్దీన్

బల్మూరు : బల్మూరు తహసిల్దారుగా సలీమొద్దీన్ శని వారం కార్యాలయంలో విధులలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజల కు అన్ని విధాలుగా సహకరిస్తూ విధులు నిర్వహిస్తానన్నారు. కార్యాలయం సిబ్బంది కూడా తనకు సహకరించాలని తెలిపారు. నూతనంగా విధులు నిర్వహించేందుకు వచ్చిన తహసిల్దా రును పలువురు మండల ప్రజలు ఆయా పార్టీల నాయకులు, యువజనలు సన్మానించారు. బదిలీపై వెళ్లిన తహసిల్దారు క్రిస్టియన్ నాయక్ గత వారం పది రోజులు అవుతు న్నప్పటికీ ఆలస్యంగా నైనా తహసిల్దార్ విధుల్లోకి రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

'చరవాణిలకు బానిసలు కాకుండా చూడాలి'

తెలకపల్లి : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చరవాణీలకు (ఫోన్లకు) బానిసలు కాకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల విద్యాధికారి ఎస్.చంద్రుడు నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రుల తో సమావేశం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రగతిని విద్యార్థులచే ప్రదర్శించారు. సమావేశంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ప్రకాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, ఉపాధ్యా యులు ప్రభాకర్, గోవర్ధన్ రావు, అరవింద్, బుచ్చిబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

వంగూర్ : మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు 21చెక్కులను ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మండలంలోని ఆడపిల్లల పెళ్లికి భారం కాకుండా వారికి రూ. 1,00,116ల సహాయం చేస్తూ అండగా సీఎం కేసీఆర్ తోడుగా ఉంటున్నారన్నారు. అనం తరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీడీవో నూతన చాంబర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమమ్మ లాలుయాదవ్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, పీఎస్‌పీఎస్ చైర్మెన్ సురేందర్ రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ హమీ ద్, వైస్ ఎంపీపీ సంధ్యా నర్సింహారెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ లావణ్య ఎల్లాగౌడ్, అధికారులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి లబ్ధిదారులను ఇళ్ల పరిశీలన

తాడూర్ : గృహలక్ష్మికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులను శనివారం తాడూరు మండల కేంద్రంలోని పరిశీలించారు. ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు రూ.3లక్షలతో ఇల్లు నిర్మించుకోవడానికి మండల కేంద్రంలోని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది నాగ మల్లయ్య, బాలయ్య గ్రామస్తులు గడ్డం శ్రీనివాసులు రాము దశరథం ఉన్నారు

5వ వార్డులో ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-కొల్లాపూర్

మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో శనివారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పర్యటించారు. రూ.98లక్షల నిధులతో నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజ్ నాల పనులను పరిశీలించారు. వార్డులో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. పూరి గుడిసెలు ఉన్న కుటుంబాలను పరిశీలించి గృహలక్ష్మి కింద ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో సైడ్ డ్రైనేజీ నాలా పనులను సాధ్యం అయినంత త్వరగా పూర్తి చేసి, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-ఉప్పునుంతల

మండలం పరిధిలో గువ్వల్లోనిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాన్ని అన్ని హంగులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకునేల నిర్మించుకుందామన్నారు. ఆలయ నిర్మాణానికి రూ.30లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటన చేయగా ఆలయ కమిటీ, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అర్చకులు, గ్రామస్తులు పూర్ణకుంభంతో పాటు అడపడచులు ఆటపాటలతో బతుకమ్మలు వేస్తూ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ రఘు, సత్యనారాయణ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జిల్లా అంతటికి సాగునీరు ఇవ్వాలి

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్



తెలకపల్లి : మహాత్మా గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నాగర్‌కర్నూలు జిల్లా అంతటికి కేఎల్ఐ ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలకు సాగునీరు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేశారు. శనివారం తెలకపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా రైతు సంఘం కార్యకర్తల శిక్షణ శిబిరాల్లో పాల్గొని అనంతరం ఏర్పాటు చేసిన విలేకరులతో వారు మాట్లాడుతూ నాగర్‌కర్నూలు జిల్లాలో చిరకాల స్వప్న కేఎల్ఐ ద్వారా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు గ్రామాలకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేరుకు మాత్రమే కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కానీ కల్వకుర్తి ప్రాంతానికి అచ్చంపేటకు అన్ని ప్రాంతాలకు సాగునీరు నేటికీ రావడంలేదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని అన్ని ప్రాంతాలకు సాగునీరు ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి గోపాల్ లక్ష్మణ్, ఎం.రమేష్, నాగరాజ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి పి.శివశంకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.మాలిక్, వి.వెంకటేష్, బాలరాజు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.


పెట్రేగిపోతున్న మెడికల్ మాఫియా

-నేషనల్ మెడికల్ కమీషన్ ఆదేశాలు భేఖాతరు
-ఎమ్మార్పీ ధర ఒకటే కానీ..
జనరిక్ షాపులలో 30 నుంచి 80శాతం తక్కువ ధరలకే లభ్యం



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలో మెడికల్ మాఫియా పేట్రేగిపోతోంది. నేషనల్ మెడికల్ కమీషన్ (ఎన్ఎంసీ) ఆదేశాల మేరకు జనరిక్ మందులను సిఫారస్ చేయాల్సిన కొంత మంది వైద్యుల అలసత్వాన్ని ఆసరగా తీసుకున్న మెడికల్ షాపుల యాజమాన్యాలు జనరిక్ మందులకు బదులుగా బ్రాండెడ్ కంపనీల మందులను రోగులకు అంటగట్టుతున్నారు. బ్రాండెడ్ కంపెనీల మందులతో పోల్చితే జనరిక్ మందులు 30 నుండి 80 శాతం కారుచౌకగా లభించడమే కాక రోగుల ఆరోగ్య సంరక్షణ పొందవచ్చును. సగటు మధ్యతరగతి ప్రజలు తమ సంపాదనలో అధిక శాతం మందులపైనే ఖర్చు చేస్తు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ భారాన్ని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం జనరిక్ మందులను అందుబాటులోకి తేవడమే కాకుండా జనరిక్ మందులనే సిఫారస్ చేయాలని, బ్రాండెడ్ జనరిక్ మందులను కూడా సిఫారస్ చేయకూడదనే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. కానీ కొంత మంది వైద్యుల ఆలసత్వం, అవగాహన లేని ప్రజల విశ్వాసాన్ని ఆసరగా తీసుకున్న మెడికల్ షాపు వ్యాపారస్తులు డబ్బే పరమావధిగా జనరిక్ మందులకు బదులుగా బ్రాండెడ్ మందులతో పాటు జనరిక్ మందులను కూడా ఎమ్మార్పీ ధరలకే రోగులకు అంటగట్టుతున్నారు. ఉదాహరణకు జ్వరానికి సాధారణంగా డాక్టర్ వద్దకు వెళ్లకుండానే చాలా మంది వాడే మందు "డోలో 650" (పారాసెటమాల్ 650 మి గ్రా.) దీని ధర 15 టాబ్లెట్లకు 29 /- రూపాయలు. ఇదే టాబ్లెట్ ను సిప్లా కంపని "పారాసిప్ 650" పేరుతో తయారు చేసి అమ్ముతుంది , దాని ధర 10 టాబ్లెట్ లకు 18/- రూపాయలు. నిజానికి జనరిక్ మెడికల్ షాపులలో పారాసెటమాల్ 650 మి గ్రా. నాలుగు రూపాయల యాబది పైసలకే పది టాబ్లెట్ లభిస్తాయి.

జనరిక్ మందులు అంటే : జనరిక్ మందులు బ్రాండెడ్ మందులు పేరు మాత్రమే వేరు తయారీ ఒకటే, ఫార్ములా ఒకటే. జనరిక్ మందులు తక్కువ ధరకు లభిస్తున్నాయి కాబట్టి అవి సరిగా పని చేస్తాయో చేయవో అని ప్రజలు భయపడుతున్నారు. జనరిక్ మందుల పై డాక్టర్లు కూడా శ్రద్ద చూపడంలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నవి. అయితే కొందరు డాక్టర్లు మాత్రం జనరిక్ వైపే మొగ్గుచూపుతున్నారు. రెండు మూడు రోజుల్లో వాడే మందులు బ్రాండెడ్ కొన్నా పర్లేదు కాని నెలల తరబడి ప్రతి నిత్యం మందులు తీసుకునే వారు మాత్రం జనరిక్ మందులు వాడడమే ఉత్తమమని కేంద్ర ప్రభుత్వం, నేషనల్ మెడికల్ కమీషన్ సూచించడంతో పాటు జనరిక్ రిట్కెల్డ్ మెడికల్ స్టోర్లను అందుబాటులోకి తీసుకువచ్చింది.



తక్కువ ధరలో జనరిక్ మందులు : తక్కువ ధరలో లభిస్తున్న జనరిక్ మందులు..మనదేశంలో ప్రతి ఏటా వేల కోట్ల మెడికల్ బిజినెస్ జరుగుతోంది. రూపాయి డ్రగ్‌ని పది రూపాయలకు విక్రయిస్తున్నా ప్రశ్నించలేని పరిస్థితి. మెడికల్ మాఫియా ఆటకట్టించడానికి జనరిక్ మెడిసన్ వచ్చినా సరైన ఆదరణలేదు. జనరిక్ వచ్చి 20 ఏళ్లు అవుతున్నా 20% మంది ప్రజలు కూడా జనరిక్ మెడికల్ షాపులకి వెళ్లడం లేదంటే జనరిక్ మెడిసన్ పట్ల ప్రజలకి అవహగానలోపం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

అచ్చంపేట ఏరియా ఆసుపత్రి ఎదురుగా మెడికల్ మాఫియా...

అచ్చంపేట పట్టణంలోని 100 పడకల ఆసుపత్రిలోని జీవన్‌ధార రిట్కెర్డ్ జనరిక్ మెడికల్ స్టోర్‌లో జైడస్ కంపెనీ వారి ఫ్లూసిడ్ ఆయింట్‌మెంట్ 50 రూపాయలకే లభిస్తుండగా అదే ఆసుపత్రి ఎదురుగా వున్న పద్మా మెడికల్ షాపులో 111 రూపాయలకు అమ్ముచున్నారు. రెండిరటి బ్రాండ్, మోతాదు, బరువు, ఎమ్మార్పీ ధర ఒకే రకంగా వున్నా ప్రభుత్వ ఆసుపత్రిలోని జీవన్‌ధార జనరిక్ రిట్కెల్ మెడికల్ షాపులో కంటే పద్మా మెడికిల్ షాపులో రెండిరతల అధిక ధరలకు అమ్ముతున్నారు. ఈ ధరల వ్యత్యాసాన్ని ఎవ్వరూ గమనించకపోవడం, ఎమ్మార్పీ ధరల కంటే 10 శాతం తక్కువ ధరలకే మందులను అమ్ముతున్నామని ప్రయివేట్ మెడికల్ స్టోర్ వ్యాపారులు వాధిస్తున్నారు. జనరిక్ మందుల షాపులలో 30 నుండి 80 శాతం తక్కువ ధరలకు అమ్ముతున్న అవే మందులు, అదే కంపెనీ మందులను ప్రయివేట్ మెడికల్ షాపుల వారు ఎలా ఎమ్మార్పీ ధరలకే అమ్ముతారని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వైద్యులు ప్రజలకు జనరిక్ మందులే సిఫారస్ చేసేలా, జనరిక్ మందులపై ప్రజలకు విశ్వాసం గొలిపేలా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

జనరిక్ మందులు - బ్రాండెడ్ మందులు ఒకటే..



జనరిక్ డ్రగ్స్ ధరలు, బ్రాండెడ్ డ్రగ్స్ ధరలతో పోలిస్తే 30 నుండి 80 శాతం తక్కువ ధరలలో లభిస్తాయి. వీటిపై ముద్రించబడే యం.ఆర్.పీ కంటే చాలా తక్కువ రేటుకే వాటిని మనకు అమ్ముతారు. తక్కువ ధరకు లభిస్తున్నాయి కాబట్టి నకిలీ మందులు అని, సరిగా పని చేస్తాయో చేయవో అని భయపడవలసిన అవసరం లేదు. బ్రాండెడ్ మందుల తయారీలో పాటించాల్సిన ప్రమాణాలన్నీ జనరిక్ మందుల తయారీలోను పాటిస్తారు. జనరిక్ మందులపై, అవి బ్రాండెడ్ మందుల్లా పనిచేయవన్న పుకార్లు లేవదీస్తున్నారు. అది నిజం కాదు జనరిక్ మందులు బ్రాండెడ్ మందులతో సమానంగా పని చేస్తాయి.

-డాక్టర్ తారాసింగ్,
డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధం : కలెక్టర్

మహబూబ్‌నగర్ డెస్క్ : ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కున్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు శనివారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుండి నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయం వరకు యువతి, యువకులు, విద్యార్థులతో 'ఐ ఓట్ ఫర్ షుఉర్(నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను) అనే నినాదంతో 5కే రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదవ్వాలన్నారు. ఓటరు కార్డుల్లో పోలింగ్ కేంద్రం, చిరునామా, పేరు, ఇతర వివరాలు తప్పుగా ఉన్నట్లయితే వాటిని సవరించుకోవాలని సూచించారు. ఒక నియోజకవర్గం నుంచి వేరే నియోజకవర్గం పరిధిలోకి ఇల్లు మారి ఉంటే ఓటరు కార్డును బదిలీ చేసుకోవాలని సూచించారు. అందుకు వేర్వేరు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అవన్నీ రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఉన్నాయని, ఎవరికి వారు స్వయంగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దగ్గర్లోని తహసిల్దార్ కార్యాలయాల్లోనూ అందజేయవచ్చన్నారు. ఓటు హక్కు పవిత్రమైనది, పరిపాలన విధానానికి ఆయుధం లాంటిదన్నారు. అందుకే ఎలాంటి ప్రలోభాలకు తలవంచకుండా ఓటు



హక్కును వినియోగించుకోవాలన్నారు. భారత ప్రజాస్వామ్య పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యంగా ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కే.మనోహర్, డీఎస్పీ మోహన్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ జి, నాగర్‌కర్నూల్ తహసిల్దార్ చంద్రశేఖర్, యువతి, యువకులు అధికారులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకొని కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంల నిరసన



మహబూబ్‌నగర్ డెస్క్ : రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న కాంట్రాక్టు ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ముందు చేస్తున్న నిరవధిక సమ్మె ఐదో రోజుకు చేరుకున్న సందర్భంగా కళ్లకు గంతలు కట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ గత రాష్ట్రవ్యాప్తంగా 5వేల మంది 16ఏండ్ల నుండి కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలు గ్రామాల్లో పనిచేస్తున్న నేటికీ పర్మనెంట్ చేయకపోవడం చాలా దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రతి నెలలో అన్ని రకాల పనులు చేయిస్తూ కేసీఆర్ కిట్టు, ఆన్‌లైన్‌లో అన్ని రకాల పనులు చేయిస్తూ, 32 రికార్డులను ఆన్‌లైన్ చేస్తూ 24గంటల పని చేస్తూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాల సీజన్ కావడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వ ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకం ప్రవేశ పెట్టిన గ్రామస్థాయిలో అనేక ఇబ్బందులను ఓర్చుకొని రాష్ట్ర ప్రభుత్వానికి పేరు తెస్తూ కరోనా కష్ట కాలంలో కూడా రెండు సంవత్సరాలు కష్టపడి ప్రాణాలకు తెగించి పనిచేసిన ప్రభుత్వం గుర్తించకుండా నోటిఫికేషన్ వేసి ఎగ్జామ్ రాయాలని నిబంధన పెట్టడం చాలా దుర్మార్గమన్నారు. ఏఎన్‌ఎంల యొక్క శ్రమను గుర్తించకుండా వారిని పర్మినెంట్ చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. తక్షణమే కాంట్రాక్టు ఏఎన్‌ఎంలను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పండగ వారంతా సెలవులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుగుణ, కృష్ణవేణి, పరిమళ, రాజేశ్వరి, కళావతి, సునీత, జలజ, జ్యోతి, అనురాధ, స్వప్న, లక్ష్మీ, నరసమ్మ సౌమ్య, రమ, నాగలక్ష్మి వనజ, చంద్రకళ, అరుణ, సుజాత, హైమావతి, నిర్మల, సాలేహ, మంజుల, శిరీష పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవం

మహబూబ్‌నగర్ డెస్క్ : నాగర్‌కర్నూల్ పట్టణ కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్ల సంఘం యూనియన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ వేడుక నిర్వహించారు. కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి ఫోటోగ్రాఫర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. 30మంది సీనియర్ ఫోటోగ్రాఫర్లను సంఘం ఆధ్వర్యంలో సన్మానాలు చేశారు. అనంతరం కెమెరా సృష్టికర్త అయిన లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూల మాల వేసి ఫోటోగ్రాఫర్లు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఫోటో వెనుక ఒక జ్ఞాపకం ఉంటుందని, అనుభూతి దాగుంటుందని, ఫోటోలు తీపిగుర్తు లకు నిదర్శనమన్నారు. కవిగాంచిన దృశ్యాన్ని ఫోటోగ్రాఫర్ చూడగలుగుతాడన్నారు. నేటి రోజుల్లో క్షణాల్లో ఎన్ని ఫోటోలనైనా తీసి వెంటనే చూడగల శాస్త్రీయ పరిజ్ఞానం ఉందన్నారు. ఒక్కో ఫోటోలో ఒక్కో నైపుణ్యత, అర్థం, పరమార్థం కనిపిస్తోందన్నారు. సెల్ఫీలు తీయడం అందుబాటులోకి వచ్చినా, కళాత్మకంగా ఫోటో తీయడం అందరికీ సాధ్యం కాదన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు సంఘం నాయకులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శనివారం ఫోటోగ్రాఫర్ల దినోత్సవం పురస్కరించుకొని ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు వీరపాగ చెన్న కేశవులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు వినోద్, పుట్ట రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని అచ్చంపేటలో శనివారం ఫోటో వీడియో గ్రాఫర్లు ఘనంగా జరుపుకున్నారు. అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తాలో ఫోటోగ్రఫీ పితామహుడు. 'లూయిస్ డాగురె' చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, వృద్దులకు పండ్లు బెడ్లు, పంపిణీ చేశారు. లైన్స్ క్లబ్ అచ్చంపేట ఆధ్వర్యంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లకు శాలువాతో సత్కరించారు. ఫోటోగ్రాఫర్లతో కలిసి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి, తాలూకా అధ్యక్షుడు




నారాయణగౌడ్, సీనియర్లు చందునాయక్ గురుస్వామి, వెంకటయ్య, భీమాచారి, శ్రీనివాసులు యాదవ్, షరీఫ్, షకీల్ రాఘవేందర్, హైదర్, నయీమ్, రామస్వామి, సలీం, పాండు, సురేష్, మధు, శేఖర్, ధోని లైన్స్ క్లబ్ అధ్యక్షులు పూజాల రమేష్, ముక్తాల వెంకటేష్, గణపతి, శ్రీనివాసులు, సుధాకర్, సూర్య, నరేష్, శ్రీనివాసులు, వెంకటేష్, నరసింహారావు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా శనివారం మండల ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలవేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఫోటోగ్రఫీ, వీడియో గ్రాఫర్‌ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మల్లేష్, మండల ఫోటో, వీడియో గ్రాఫర్లు మిత్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

'సీఎం సహాయనిధి పేదలకు వరం'

పెద్దకొత్తపల్లి : అనారోగ్యంతో బాధపడుతూ, అనుకోకుండా జరిగే ప్రమాదాలకు గురి అయి మెరుగైన చికిత్స చేసుకోలేని పేదవారికి సీఎం సహాయనిధి కొండంత భరోసాను ఇస్తుందని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని జొన్నలబొడ గ్రామానికి చెందిన సాయితేజ అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతున విషయాన్ని హర్ష అన్న యువసేన తాలూకా నాయకుడు రవి నాయక్, మండల కేంద్రానికి చెందిన బుడుగు కృష్ణయ్య విషయాన్ని పి.నాగరాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి రూ. 1,25,000, లక్ష సీఎం సహాయనిధి నుంచి మంజూరు చేయించారు. కార్యక్రమంలో గోపాల్ నాయక్, రాంబాబు, ఎల్లయ్య, బాల మల్లయ్య, మల్లయ్యలు గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.



మహబూబ్‌నగర్ డెస్క్ : నాగర్‌కర్నూల్ మండలం లోని కుమ్మెర గ్రామానికి చెందిన నాగరాజు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఎమ్మెల్యే హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 2లక్షల ఎల్ఓసీ లెటర్ మంజూరు చేయించి శనివారం బాధితుని తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు

వెల్దండ : సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని బైరాపూర్ గ్రామానికి చెందిన గుడ్ల నరం లింగయ్యకు ప్రభుత్వం ద్వార మంజూరైన రూ.1లక్ష ఎల్ఓసీ చెక్కును ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ శనివారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దార్ల కుమార్, ఉప సర్పంచ్ రమేష్ గౌడ్, భాస్కర్ రావు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ మండలం మున్సిపాలిటి చెందిన 12మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ పథకం కింద మంజూరు అయిన రూ.2,26,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఎమెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

వంగూరు/అచ్చంపేట : సీఎం రిలీఫ్ ఫండ్ రూ.60 వేల చెక్కును శనివారం వంగూరు మండలంలోని తిరుమ లగిరి గ్రామానికి చెందిన అల్వాల్‌రెడ్డికి, బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన లక్ష్మమ్మకు రూ.27వేల చెక్కులను ఎంపీ రాములు హైదరాబాద్‌లో తన నివాసంలో అందజేశారు.

ముత్యాలుకు ఘన నివాళి

వెల్దండ : స్వతంత్ర సమరయోధులు, వెల్దండ తొలి సర్పంచ్ బిక్కుమాండ్ల ముత్యాలు 50వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ, ఆర్యవైశ్య సంఘం, కాంగ్రెస్ అధ్వర్యంలో శనివారం వెల్దండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ముత్యాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ భూపతిరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, పూరి వజ్రలింగంతో పాటు ప్రజా ప్రతినిధులు, ప్రజలు ముత్యాలు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, సమాజ సేవకులు పాపిశెట్టి రాము, ఎంపీటీసీలు ఉమా విజయేందర్ రెడ్డి, జ్యోతి నిరంజన్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్, ముస్లిం మైనారిటీ సంఘం అధ్యక్షులు రషీద్, జోగయ్య, ప్రధానోపాధ్యాయులు అంజయ్య, తిరుపతి బాయి, జైపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, అంజన్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఎండి అలీమ్, గ్రామ రైతు కన్వీనర్ తాటికొండ కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు రాము, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

పదర : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పదర మండల విద్యాధికారి బాలకిషన్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పీఈటీ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ 67వ మండల స్థాయి క్రీడా పోటీలకు ఎంఈఓ బాలకిషన్ ముఖ్యఅతిథిగా హాజరై మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. మండలస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు అండర్-14, అండర్-17 విభాగాలలో ఎంపికైన వారు డివిజన్ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రవీందర్, గోపిసింగ్, శ్రీను, నానకమ్మ జయపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

'వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి'

తెలకపల్లి : వృద్ధులు సంచార వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ అన్నారు. శనివారం రెడ్‌క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా వృద్ధులకు ఉచిత సంచర వాహన వైద్య సేవలను తెలకపల్లి మండల పరిధిలోని దాసూపల్లి గ్రామములో నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటి తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మధన్ మోహన్, మొబైల్ మెడికల్ యూనిట్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ స్వర్ణలత, రెడ్‌క్రాస్ సెక్రటరి సి.రమేష్ రెడ్డి, జిల్లా యూత్ రెడ్‌క్రాస్ కన్వీనర్ డి.కుమార్, మేనేజింగ్ కమిటీ సభ్యులు కృష్ణరావు, డా.సంధ్య, డా.అక్షర్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎం, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలకపల్లి : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సీపీఆర్ శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రెడ్‌క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ జూనియర్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్, సీపీఆర్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్.చంద్రుడు నాయక్, హెచ్ఎం బాలస్వామి, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మెన్ ప్రకాష్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణయ్య, రెడ్‌క్రాస్ యూత్ కన్వీనర్ డి.కుమార్, మేనేజింగ్ కమిటీ సభ్యులు కృష్ణరావు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీలకు సీఎం కేసీఆర్ పెద్దపీట

- పభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



అచ్చంపేట రూరల్ : దేశంలో ఎక్కడా లేనివిధంగా ముస్లిం మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేశారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో మైనార్టీ బంధు పథకం కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను అర్హులైన మైనార్టీ మహిళలకు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శాంత కుమారి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, ఆర్డీఓ గోపి రామ్ నాయక్, ఎంపీడీవో మధుసూదన్ గౌడ్, ఎంపీపీ ఆర్.శాంతాబాయి లోక్యా నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బలుసు అరుణ, మాజీ మున్సిపల్ చైర్మన్ కే.తులసీరామ్ నాయక్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీహరి రాజు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ నియోజకవర్గంలోని కొల్లాపూర్, కోడెర్, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి మండలాలకు చెందిన 27మంది లబ్దిదారులకు మైనారిటీ బంధు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మైనారిటీ నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : తెలంగాణ రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ సోదరులు ఆర్థికంగా ఎదగాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్మమని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పెద్దకొత్తపల్లి మండలానికి చెందిన మైనార్టీ బంధుకు ఎంపికైన 5మంది లబ్దిదారులైన మైనార్టీ ముస్లింలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి ఎంపీడీవో కృష్ణయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి.నాగరాజు, మాజీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సోమిశెట్టి రాజశేఖర్, మేకల చంద్రయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
నారాయణపేట
గద్వాల 4
ఆదివారం 20 ఆగస్టు 2023



బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆవిష్కరణ

నారాయణపేట టౌన్ : బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ 2022 పేట జిల్లా పుస్తకమును కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుస్తకంలో నారాయణపేట జిల్లాకు సంబంధించిన భౌగోళిక స్వరూపము, వాతావరణ వివరములు, వర్షపాతం, నదులు, వ్యవసాయము, జనాభా, సంస్కృతి వివరాలు, జిల్లాలోని వివిధ శాఖల ప్రగతి వివరములు పొందుపరిచినట్లుగా తెలిపారు.కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి బి.గోవింద రాజన్, జిల్లా పౌర సంబంధాల అధికారి రషీద్, ఉప ప్రణాళిక అధికారులు జి.శ్రీదేవి, బి.నర్సిములు, ఎంపీఎస్ఓలు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి గొప్ప వరం : ఎమ్మెల్యే

జోగులాంబ గద్వాల : సీఎం సహాయనిధి పేద ప్రజలకు గొప్ప వరమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మల్దకల్ మండలం మల్లెందొడ్డి గ్రామానికి చెందిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జడ్పీటీసీ రాజశేఖర్, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ శంకర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు నరసింహారెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

క్రీడలలో మాంటిస్సోరి విద్యార్థుల ప్రతిభ

అలంపూర్ : అలంపూరు పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో ఈ నెల 17న నిర్వహించిన 67వ యస్జీయఫ్ క్రీడల్లో అలంపూరు మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో అండర్-14, అండర్-17 విభాగాలలో నిర్వహించిన మండలస్థాయి పోటీలలో మాంటిస్సోరి విద్యార్థులు అండర్-14 బాలుర విభాగంలో వాలీబాల్ నందు ప్రథమ బహుమతిని, కబడ్డీ నందు అండర్-14 విభాగంలో బాలికలు ప్రథమ బహుమతిని, కోకో నందు ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. అండర్-17 బాలుర విభాగంలో వాలీబాల్ నందు ప్రథమ బహుమతిని, కబడ్డీలో ద్వితీయ బహుమతిని, కోకోలో ద్వితీయ బహుమతిని సాధించారు. అండర్-17 బాలికల విభాగంలో కబడ్డీలో ప్రథమ బహుమతిని, వాలీబాల్‌లో ద్వితీయ బహుమతి సాధించినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శివనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగలక్ష్మి, పాఠశాల డైరెక్టర్ కె.యస్.వి.రవి ప్రకాశ్ విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.

ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

గద్వాల జోగులాంబ : ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత శనివారం గద్వాల టీఎన్జీవో హాల్‌నందు ఆశ యూనియన్ జిల్లా సమావేశము జిల్లా అధ్యక్షురాలు పద్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశాలకు తెలంగాణ ప్రభుత్వము తక్షణమే ఫిక్స్ వేతనము 18 వేల రూపాయలు ఇవ్వాలని, డ్రెస్సలెన్స్ ప్రమాద బీమా ఆరోగ్య భీమా సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈనెల 23న కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వివి.నరసింహ, ఆశ యూనియన్ జిల్లా నాయకురాలు కాంతమ్మ, మాధవి, కురవపల్లి పద్మ అనసూయ, నరసమ్మ, సరస్వతి పాల్గొన్నారు

విద్యార్థిని పరామర్శించిన ఎంపీపీ విజయ్ కుమార్

గట్టు : మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన సునీత విద్యార్థి హనుమాడ మండల కేంద్రంలోని ఉన్న సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. రెండు రోజుల క్రితం సంక్షేమ గురుకుల పాఠశాలలోని విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడింది. తోటి విద్యార్థులు గ్రహించి అక్కడున్న ఉపాధ్యాయులకు తెలపగా చికిత్స కోసం హైదరాబాదులో ఉన్న గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న గట్టు ఎంపీపీ విజయకుమార్ విద్యార్థిని పరామర్శించారు. అక్కడున్న డాక్టర్లతో మాట్లాడుతూ విద్యార్థి మెరుగన్న చికిత్స అందించాలని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్

గద్వాల జోగులాంబ : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల మండలం పరిధిలోని పలు గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులకు బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయలు, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. గద్వాల మండలం పరిధిలోని వివిధ గ్రామాల సంబంధించిన బీసీ కుల వృత్తుల సంబంధించిన 23 మందికి మొదటి విడుదలలో లక్ష రూపాయల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ్, జడ్పీ వైస్ ఛైర్మన్ సరోజమ్మ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు మాజీద్, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, మండలం అధ్యక్షుడు రాముడు, సర్పంచులు.తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు వరం: ఎమ్మెల్యే

ఊట్కూర్ : ప్రభుత్వ పథకాలు ప్రజలకు వరంలా ఉన్నాయని అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల కోసం పనిచేస్తున్నానని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు శనివారం మండల పరిధిలోని నిల్ గుర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు వేదిక భవనం అంగన్వాడి సెంటర్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో జడ్పీటిసి అశోక్ గౌడ్ ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి స్థానిక సర్పంచ్ యశోదమ్మ ఎంపీటీసీ వీరా రాఘవరెడ్డి ఎంపీడీవో కాలప్ప పిఏసిఎస్ వెంకటేశ్వర్ రెడ్డి రైతు సమన్వయ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి కో ఆప్షన్ నెంబర్ షా బు. తదితరులు పాల్గొన్నారు

గృహలక్ష్మి ధృవ పత్రాల పరిశీలన

క్రిష్ణా : గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ధ్రువపత్రాల పరిశీలన చేశారు. మండలంలోని మూడుమాల్, తంగడిగి, గురుజాల, కుసుమూర్తి గ్రామంలో శనివారం ఎంపీడీవో శ్రీనివాసులు మరియు రెవెన్యూ అధికారులు ఇంటింటికి వెళ్లి అభ్యర్థులు ధ్రువపత్రాలను పరిశీలించారు, ఇంటి స్థలం ఉన్న పేదలు పక్కా ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకం కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ధ్రువత్రల పరిశీలన మరియు కాళీ స్థలాలను పరిశీలించారు. అభ్యర్థులు ఇల్లు కలిగి ఉన్నారా లేదా స్వయంగా ఇంటి దగ్గరకు వెళ్లి పరిశీలించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఉన్నారు.

విద్యార్థులను తప్పకుండా పాఠశాలకు పంపాలి

మల్దకల్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం నందు విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమ్మానియేల్ మాట్లాడుతూ విద్యార్థులను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపాలన్నారు.

నారాయణపేట టౌన్ : పేట మండలం లక్ష్మీపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు వై.జనార్దన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలను క్రమం తప్పకుండ బడికి పంపాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రామ్మోహన్, ఎంపీటీసీ బాలమణి బాలరాజ్,ఎస్ఎంసీ ఛైర్మన్ జయ ప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లోకి చేరిక

గట్టు : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గట్టు మండల కేంద్రానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, రామకృష్ణ రెడ్డి ఆధ్వరంలో బీఆర్ఎస్‌లో చేరిన వార్డు మెంబెర్ మాల నాగరాజు, వాగులగేరి బొజ్జయ్య నాయుడు, కడియల్ యర నర్సింహులు, టోకు భీమేష్, మీసాల నర్సింహులు, కుర్వ బుడ్డా రంగన్న, ఆయన అనుచరులతో కలిసి ఆ పార్టీని విడిచి శనివారం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు బీఆర్ఎస్‌లోకి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. . కార్యక్రమంలో గ్రంథాలయ ఛైర్మన్ రామన్ గౌడ్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్ ఎంపీపీ విజయ్, గట్టు మండల రైతు సంఘం అధ్యక్షుడు, గట్టు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, ఎస్ రాము నాయుడు, జి.బజారి, వీరారెడ్డి, గౌళ్ళ కృష్ణ, గంగిమాన్ దొడ్డి నర్సింహులు, కరెన్న, హరిజన కరెప్ప పాల్గొన్నారు.

విద్యార్థులు చేస్తున్న మంచి పనిని మెచ్చుకోవాలి

నవ తెలంగాణ-ఊట్కూర్

విద్యార్థులు చేస్తున్న మంచి పనిని గుర్తించి వాళ్లను మెచ్చుకోవాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో(పాజిటివ్ పేరేంటింగ్) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహ మాట్లాడుతూ విద్యార్థులు చేస్తున్న పనిలో మంచిని గురించి తల్లిదండ్రులు వాళ్లను మెచ్చుకోవాలన్నారు. మాట్లాడే విధానంలో చేసే పనిలో పిల్లలకు ఆదర్శంగా నిలవాలని దానిని పిల్లలు అనుచరిస్తారన్నారు. పిల్లలలో అనేక రకాల మార్పులు వస్తాయని తెలిపారు. చదువుకోవడం కోసం పిల్లలకు ఇంటి దగ్గర మంచి వాతావరణం కల్పించాలని కోరారు. పిల్లలను టీవీ, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంచాలని సూచించారు. రోజులో కొంత సమయమైనా తల్లిదండ్రులు పిల్లలతో గడపాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కృష్ణమ్మ, భాస్కర్, శ్రీదర్, సవంత, లక్ష్మణ్, రేవతి, విజయ్‌కుమార్, విద్యార్థుల పేరెంట్స్ పాల్గొన్నారు.

ఓటు ఎంతో విలువైనది : కలెక్టర్లు





నవ తెలంగాణ-జోగులాంబ గద్వాల

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు I VOTE FOR SURE నినాదంతో నూతన కలెక్టర్ కార్యాలయం నుండి కృష్ణవేణి చౌక్ వరకు ఏర్పాటు చేసిన 5కే రన్‌ను జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ I VOTE FOR SURE రాబోయే ఎన్నికల కోసం ఓటర్ కార్డులు సవరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పక ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకు గాను ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. అక్టోబర్ ఒకటి 2023 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. మీ ఇంటిలో ఎవరైనా అన్నాతమ్ముళ్ళు, అక్కా చెల్లెలు ఎవరు ఉన్నా వారికి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్ జాబితాలో నమోదు చేయించాలన్నారు. ముందుగానే ఓటు హక్కు ఉన్నవారు ఓటర్ జాబితాలో ఓటు ఉందా లేదా అని ఆన్‌లైన్‌లో చెక్ చేసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ నేను తప్పక ఓటు వేస్తాను అనే కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరికి ఓటు హక్కుపై అవగాహన కలుగుతుందన్నారు. ఓటు అమూల్యమైనదని, ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలను ఓటు హక్కు ద్వారా ఎన్నుకుంటామని, డబ్బు, మద్యం ఇతర ఆకర్షణలకు లొంగకుండా ఓటు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమములో జిల్లా అధికారులు, తహశిల్దార్‌లు, ఎంపీడీఓలు, ఉద్యోగులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని ఎస్పీ పరేడ్ గ్రౌండ్ నుండి శనివారం కలెక్టర్ కోయ శ్రీహర్ష ఓటు హక్కుపై 5 కే రన్ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు విలువైనదని దానిని సద్వినియోగం చేసుకొని మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఎవరైన 18 సంవత్సరాలు పైబడిన వారు వెంటనే ఓటర్‌గా పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. రాబోవు మూడు నెలలలో అసెంబ్లీ ఎన్నికలు వస్తున్నందున ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకొని సరైన అభ్యర్థిని ఎన్నుకునేలా కృషి చేయాలన్నారు. 5 కే రన్ ద్వారా ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ రెవిన్యూ పి.అశోక్‌కుమార్, డీఎస్పీ సత్యనారాయణ, ఏ.ఓ.నర్సింగ్ రావు, తహశీల్దార్ రాణప్రతాప్ సింగ్, మున్సిపల్ కమిషనర్ సునీత, జిల్లా అధికారులు, వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

హమాలీలకు సమగ్ర చట్టం చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-ధరూరు



హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం చేయడం ద్వారా ఇన్సూరెన్స్, గుర్తింపు కార్డులు, ప్రమాద భీమా, పీఎఫ్, ఈఎస్ఐలాంటి సౌకర్యాలు కల్పించాలని, అడ్డాలకు స్థలాలు కేటాయించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో బజారు లోడింగ్ అండ్ అన్‌లోడింగ్ హమాలీ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) జనరల్ బాడీ సమావేశం నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సంవత్సరాల తరబడి హమాలీలుగా మూటలు మోస్తూ సమాజానికి సేవ చేస్తున్న వారి పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. మూటలు మోస్తున్న సందర్భంగా ప్రమాదాలు జరిగితే ఎలాంటి భద్రతా లేకుండా కార్మికులు అభద్రతా భావంతో పని చేయాల్సి వస్తోందన్నారు. హమాలీలందరికీ సమగ్ర చట్టం చేసి దానిద్వారా భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాల్లో హమాలీ కార్మికులకు ప్రాధాన్యత కల్పించాలని ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బంధులాంటి పథకాల్లో హమాలీలకు అవకాశం కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈనెల 26, 27 తేదీలలో గద్వాలలో జరిగే సీఐటీయూ జిల్లా కార్మిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హమాలీ సంఘం నాయకులు గోవిందు, దేవదాసు, ఆంజనేయులు, కృష్ణ, మునెప్ప, గోసి గోవిందు, మోష పాల్గొన్నారు.

21న ఛలో కలెక్టరేట్ : ఎస్ఎఫ్ఐ



నవ తెలంగాణ-నారాయణపేట టౌన్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 21న ఛలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఛలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల తో కలిసి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు పరచాలని, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యత కల్పించాలని, సంక్షేమ హాస్టల్లో మెస్, కాస్మోటిక్ చార్జీలు, పెంచాలని తదితర డిమాండ్లతో ఈనెల 21న ఛలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమము ఉంటుందన్నారు. కావున విద్యార్థులు మక్తల్ మండల కేంద్రం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. వాల్‌పోస్టర్ విడుదల చేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అక్షయ్ కుమార్, పవన్ కుమార్, శ్యామల, విష్ణు విజయ్, నవీన, గోవర్ధన్, బాలరాజు పాల్గొన్నారు.

గృహలక్ష్మి లబ్దిదారుల దరఖాస్తుల పరిశీలన

నవ తెలంగాణ-జోగులాంబ గద్వాల

రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ప్రకటించిన గృహలక్ష్మీ పథకానికి వచ్చిన లబ్ధిదారుల దరఖాస్తులతో ఇంటింటికి వెళ్లి పూర్తిస్థాయిలో విచారించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎంపీడీఓలు, కమిషనర్‌లను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు గృహలక్ష్మి పథకం దరఖాస్తులపై ఎంపీడీఓలు, కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో వచ్చిన గృహలక్ష్మి పథకానికి సంబంధించిన దరఖాస్తులను త్వరగా ఇంటింటికి వెళ్లి విచారించి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థలం ఉండి గృహం నిర్మించుకోవడానికి వీలుగా అసలైన గృహలక్ష్మి లబ్దిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారిగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయని వివరాలు అడిగి తెలుగుసుకున్నారు. ఇంకా ఇంటింటికి వెళ్లి విచారించ వలసిన పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో పంచాయితీ సెక్రటరిలు ఆసరా పెన్షన్‌కు సంబంధించి భర్త చనిపోయిన వారిని గుర్తించి భార్యకు వితంతువు పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హరితహారంలో భాగంగా ఈ నెల 26న జిల్లాకు ఉన్న లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా గ్రామీణ అభివృధి అధికారికి ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు, డీఆర్‌డీఓ ఉమాదేవి, మున్సిపల్ కమీషనర్ నర్సింహ, అన్ని మండలాల ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

డీఎస్పీ కార్యాలయాన్ని ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ

నవ తెలంగాణ-నారాయణపేట టౌన్

జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ డీఎస్పీ కార్యాలయంలోని పెండింగ్ ఫైల్స్ ఎస్సీ, ఎస్టీ కేసులు, డౌరీ డెత్ కేసులు, మర్డర్ కేసులు పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని కేసులు ఇన్ టైంలో పెండింగ్ క్లియర్ చేయాలని సూచించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్‌లలో పోలీస్ అధికారుల పనితీరుపై దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించి కోర్టు అధికారులతో సమన్వయం చేసుకుంటూ కేసులను పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి అవసరాన్ని ముందుగా గుర్తించి నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సందర్భంగా అల్లర్లు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను, అక్రమ కార్యకలాపాలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను గుర్తించాలన్నారు. గత ఎన్నికల సందర్భంగా జరిగిన నేరాలను దృష్టిలో ఉంచుకుని సాధారణ, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. అంతర్ జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు, పాతవి కాకుండా కొత్తగా ఏమైనా ఏర్పాటు చేయాలనే వాటిని గుర్తించాలని తెలిపారు. కర్ణాటక రాష్ట్ర బోర్డర్ పోలీస్ అధికారులతో కో-ఆర్డినేషన్‌తో ఉండి ఎలక్షన్ సమయంలో వారి బోర్డర్‌లో కూడా చెక్ పోస్టులు ఏర్పాటు చేసుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి సూచించారు. ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకు సంబంధించి ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, మక్తల్ సీఐ రాంలాల్, ఎస్సై పర్వతాలు ఉన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

నవతెలంగాణ- గట్టు

మండల పరిధిలోని మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించారు. మండల స్థాయి క్రీడా పోటీలు సెలక్షన్‌కు మండలంలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు కేజీబీవీపీ, సంక్షేమ గురుకుల పాఠశాల 8, 9, 10వ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. అండర్-14, అండర్17 విద్యార్థులకు కోకో, కబడ్డీ, వాలీబాల్ సెలక్షన్‌కు మొత్తం 250మంది విద్యార్థులు పాల్గొన్నారు. పీఈటీ అసోసియేషన్ ప్రజెంట్ భీమన్న పాల్గొని ఆయనతో పాటు మండల స్థాయి సెలక్షన్ చేశారు. అందులోని అండర్-14 బాలికలను 36మంది, అండర్ -14 బాలురు 36, అండర్-17 బాలికల 36, అండర్-17 బాలురు 36మందిని సెలక్షన్ చేశారు. మొత్తం 144 మందిని జిల్లా సెలక్షన్‌కు చేశారు. కార్యక్రమంలో మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింలు వీటిలో రామ్ లక్ష్మణ్, గణేష్, చిన్న నరసింహులు, నర్సింలు, రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదాయానికి గండికోతున్న కాంటాక్ట్ ?

- అనుమతి లేకుండానే ఇసుక వాడటం

నవ తెలంగాణ-ఉండవెల్లి



ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని కాంట్రాక్టర్లు పనిచేస్తూ గండి కొడుతున్నారు. చేపడుతున్న అభివృద్ధి పన్నులకు ఇసుక అవసరం ఉంది ఎటువంటి అనుమతి లేకుండా భారీ మొత్తంలో ఇసుక నిల్వ చేసుకుని అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు కాంటాక్ట్. వివరాల్లోకి వెళితే మనపాడు మండల కేంద్రంలో 90లక్షల రోడ్డు అభివృద్ధి పనులకు కాంట్రాక్టర్లు పనులు నిర్వహిస్తున్నారు. ఇట్టి పనులు చేపట్టేందుకు ఇసుక కంకర అవసరము ఉన్నది. తుంగభద్ర నది నుంచి భారీ మొత్తంలో ఇసుకను డంపు చేసుకొని పనులు చేస్తున్నారు. సామాన్య మానవునికి ఇసుక అందరక ఇండ్ల నిర్మాణాలు నిలిచిపోయాయి. ఇంత పెద్ద మొత్తంలో ఇసుక పోగు చేసుకొని పనులు చేపడుతున్న పోలీసు, రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. శనివారం అ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రాకుండా పోవడం అధికారులు పట్టించుకోకపోవడం ఉన్నతాధి కారుల ఆదేశాలు బేకాతర్ చేయడం అనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

21న ఛలో కలెక్టరేట్ : పీడీఎస్‌యూ

నవతెలంగాణ-ధన్వాడ

పాతపల్లి ప్రజా పంత కార్యాల యంలో విద్య సంస్థలను సమస్యల పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం అధ్వర్యంలో ఈనెల 21న ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా నాయకులు కురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ విద్యాసంస్థలలో అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. విద్యాసంస్థల ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందలేదన్నారు. అట్లాగే ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని నారాయణపేట జిల్లా కేంద్రంలో పీజీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, మహిళ డిగ్రీ కాలేజ్‌ను ఏర్పాటు చేయాలని, తదితర డిమాండ్స్‌తో ఆగస్ట్ 21న ఛలో కలెక్టరేట్‌ను విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు కుజ్రత్ అలి, నవీన్, రాకేష్ పాల్గొన్నారు

పేరెంట్ల పాజిటివ్ సమావేశం

నవ తెలంగాణ-నారాయణపేట టౌన్

పేట మండల పరిధిలోని జాజాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాజిటివ్ పేరెంట్ల సమావేశం అంశంపై తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు బీజీ.కనకప్ప మాట్లాడుతూ పాజిటివ్ పేరెంటింగ్ పిల్లలకు సహకారం అందించే వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు. అలాంటి వాతావరణంలో పిల్లలు ప్రేమను పొందుతారన్నారు. వారికి తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. భావోద్వేగపరంగా సురక్షిత భావన వారిలో ఏర్పడుతుందన్నారు. ఈ వాతావరణంలో పద్ధతులు ప్రతికూల ప్రవర్తనను శిక్షించడం కంటే సానుకూల ప్రవర్తనను ప్రోత్సహించడంపై దృష్టి పెడతాయి. తల్లిదండ్రులు తాదాత్మ్యత, అవగాహనతో సమస్యలను పరిష్కరించడం ద్వారా తమ పిల్లలు సవాళ్ళను మరింత సమర్థవంతంగా ఎదుర్కొనేలా చేయడంలో సహాయపడగలరు. మధ్యాహ్న భోజనం, విద్యార్థుల హాజరు శాతము, విద్యార్థుల చదువుపై చర్చించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము సత్యనారాయణ, శోభారాణి, హెచ్.భాను ప్రకాష్, లక్ష్మణ, మధుసూదన్, సురేఖ, నిర్మల, శిరీష, కృష్ణవేణి, మాణిక్యప్ప, వెంకటేష్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి : ఎస్పీ కె.సృజన

జోగులాంబ గద్వాల : నమోదు అయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టి పకడ్బందీగా ఇంటరాగేషన్ రిపోర్ట్ తయారు చేసి కోర్టు లో చార్జి వేయడం ద్వారా నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెంచేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలనీ ఎస్పీ కె. సృజన గారు తెలిపారు.శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ గారు పోలీస్ అధికారులతో నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని పోలీస్టేషన్లలో పెండింగులో ఉన్న కేసులను వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకుని పెండింగులో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. .ఈ కార్యక్రమంలో డి. ఎస్పీ శ్రీ పి . వెంకటేశ్వర్లు గారు, గద్వాల్ సి. ఐ శ్రీ శ్రీనివాస్ గారు, ఆలంపూర్ సి. ఐ శ్రీ డి.రాజు, ఎస్బి ఇన్స్పెక్టర్ శివకుమార్ , డీసీ ఆర్బి ఇన్స్పెక్టర్ రామ స్వామి , సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి , ఎస్సై లు, ఐటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ

నవ తెలంగాణ- కృష్ణ

ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోటు పుస్తకాలను ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. మండల వనరుల కేంద్రంలో శనివారం ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ముఖ్యపాధ్యాయులు నిజముద్దీన్, వసిఆర్పి రమేష్, అమీన్ రెడ్డి, ఎంఐఎస్ నరేష్, ఐఆర్పి నాగేష్, ఉపాధ్యాయులు సి నాగరాజ్, రేణుకా పాల్గొన్నారు.

మృతుని కుటుంబ సభ్యులను పరామర్శ

నవ తెలంగాణ-క్రిష్ణా

మండలంలోని కున్సి గ్రామంలో మరణించిన ఎరుకల బసవరాజు కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి శ్రీహరి పరామర్శించారు. శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎరుకల బసవరాజ్ కుటుంబ సభ్యులను ఆయన పరమర్శించి మనోధైర్యాన్ని నింపి సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు గౌడ్, పిట్టల సిద్ధప్ప, అలిగేరి విట్టల్, బి.శరణం, నూగప్ప, కే.నారాయణ, శ్రీనివాస్, అలిగేరి శివకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ఫోటోగ్రాఫర్స్ డే

నవతెలంగాణ-గట్టు

మండలం కేంద్రంలోని ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 184వ ఫోటో గ్రాఫర్స్ డే కెమెరా సృష్టికర్త లూయిడాగ్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఇవాళ అర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సింలు గౌడ్, ఉపాధ్యక్షులు కమ్మరి వెంకటేష్ కుమార్, సురేష్, మౌలాలి, వీరేష్, చిన్నరాజు, అశోక్, ధనుంజయ్, శీను, ఫోటో, వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.